# అడ్డదారులు

పెద్దకథ ప్రారంభం!

## టి.ఎస్.ఎ.కృష్ణమూర్తి

**రాధ మెడలో తాళిబొట్టు కట్టేశాడు వరుడు. వారిమీద అక్షింతల వర్షం కురుస్తోంది. నాకు బాగా వెనుకగా నిలబడ్డవాళ్ళు వేస్తున్న అక్షింతలు నా తలమీద కూడా పడ్తున్నాయి కొద్ది కొద్దిగా.**

**నా చేతిలోని అక్షింతలు మూడు పర్యాయాలుగా రాధవైపు విసిరి, జేబురుమాలుతో చేతికి అంటిన పసుపును తుడిచేసుకుంటూ లలిత ఎక్కడుందా అని కళ్ళతోనే వెతకడం మొదలుపెట్టాను.**

మనుషులు అటూ, ఇటూ కదలడం మొదలుపెట్టారు. అందువల్ల నా అన్వేషణ చప్పున ఫలించలేదు.

ఐదు నిముషాలపాటు శ్రమపడి చివరికి ఎలాగైతేనేం ఆడవాళ్ళ మధ్యన ఎవరో స్నేహితురాళ్ళతో కాబోలు మాట్లాడుతూ కూర్చుని వున్న లలితను కనిపెట్టేశాను. అయితే లలిత నేనున్నవైపు చూడలేదు. అసలు ఆవిడ ధ్యాసే ఈ వైపులేదు.

లలిత చాల మారిపోయింది. మునుపు ఎరుపు రంగుతో సన్నగా వుండేది. ఇప్పుడు బాగా తెల్లగా, లావుగా నిండుగా కన్పిస్తోంది. బుగ్గలు నునుపెక్కడం వల్ల కాబోలు ముఖం చంద్రబింబంలా కన్పిస్తోంది పెద్ద పెద్ద కళ్ళతో అందంగా.

ముహూర్తానికి కేవలం పదినిముషాల ముందుగా ఇక్కడికి చేరుకోగలిగాను. కనీసం ఓ అరగంట ... గంట ముందుగా వచ్చివుండినా లలిత దగ్గరగా, తనతో కబుర్లు చెప్తూ కూర్చుని వుండేవాణ్ణేమో ?

అంతమంది మీదుగానూ ఓ లాంగ్ జంప్‌చేసి లలిత ప్రక్కన దూకాలనిపించింది నాకు. నా కోరిక నాకే నవ్వు తెప్పించగా చిన్నగా నవ్వుకుని లలితను తదేకంగా, ప్రేమగా చూడసాగాను. ఇంతలో మళ్ళీ పందిట్లోని మనుషులు అటూ ఇటూ తిరుగుతూ నా చూపులకు అడ్డుపడ సాగారు. విసుక్కుంటూ మండపంవైపు చూశాను. వధూ వరులను ప్రక్క ప్రక్కగా కూర్చోబెట్టి చదివింపులు ప్రారంభించాడు పురోహితుడు.

రాధ పెళ్ళి పత్రిక పోస్టలువాళ్ళ పుణ్యమా అని నిన్న మధ్యాహ్నం అందింది. వెంటనే శెలవు పెట్టినా మరికొన్ని ముఖ్యమైన పనులుండడం వల్ల అవన్నీ ముగించుకుని స్టేషను చేరుకునేసరికి రాత్రి పది దాటింది. తిరుమలా ఎక్స్‌ప్రెస్ వెళ్ళిపోయింది అప్పటికే. పదకొండు గంటలకు ఫిఫ్టీఫోర్ ఎక్కాను. గూడూరులో తిరుమలాను క్యాచ్ చేయవచ్చను కున్నాను. అయితే దురదృష్టవశాత్తు దాదాపు రెండు గంటలు ఆలస్యంగా ఉదయం ఆరున్నరకు చేరింది ఫిఫ్టీఫోర్ ఎక్స్‌ప్రెస్ గూడూరుకు. వెంటనే బస్టాండుకు వెళ్ళి ఆర్. టి. సి. బస్ పట్టుకుని మూగవాడు అమ్మా అన్నట్లు ముహూర్తం సమయానికి పది నిముషాలు ముందుగా ఇక్కడికి చేరుకున్నాను. ఈ హడావుడి ప్రయాణంలో ప్రెజన్‌టేషన్ పట్టుకువచ్చే అవకాశం ఏది ? అందువల్ల మళ్ళీ తల లలిత కూర్చున్న వైపు తిప్పాను.

లలిత కబుర్ల మధ్య గలగలా నవ్వుతోంది ఆనందంగా... అందంగా... అటూ ఇటూ చూడకుండా.

నాకు కొద్దిగా చిరాకనిపించింది. నేను ముఖ్యంగా ఇక్కడికి రావడం లలితను కలుసుకోవడం కోసమే. లలితను కలుసుకుని మూడు సంవత్సరాలు దాటిపోయాయి. రాధ పెళ్ళిపత్రిక అందగానే ఎంతో ఆనందంగా పరిగెత్తుకు వచ్చేశాను.

లలితతో మాట్లాడాలని నా మనసు ఎంత తహతహ లాడుతోందో అంతకు రెట్టింపుగా మనుషులు అడ్డుకుని వున్నారు మా మధ్యన సందులేకుండా.

నా భుజంమీద చేయిపడింది. వెనక్కి తిరిగి చూశాను. ట్వీడ్ సూటులో మెరిసిపోతూ దినేష్.

''ఒరేయి మన రాజిగాడురా !'' అని అరుస్తూ కొంచెం దూరంగా నిలబడివున్న మా మిత్రులను పిలిచాడు. లలితనే అన్వేషించడంలో నేను మరెవర్నీ గమనించలేక పోయాను మగవాళ్ళలో.

రామ్మూర్తి, రంగస్వామీ, విజయ్ ముగ్గురూ మా దగ్గరకు వచ్చేశారు. అంతలోనే నా కళ్ళు మరెవరో మూశారు. ఆ స్పర్శ ఎన్ని జన్మలెత్తినా మరచిపోలేనిది.

''ఒరేయి వదులురా ! డేవిడ్ అని తెలుసుకోలేని అవివేకిని కాను !'' అన్నాను ఆనందంగా. వాడు నా ప్రాణంలో ప్రాణం.

డేవిడ్ నా కళ్ళను కప్పిన చేతులను వెనక్కి తీసుకునేసి నవ్వుతూ నా ముందుకు వచ్చాడు. ఆలోగా దినేష్ కూడా వచ్చి మాతో కలిశాడు.

''ఒరేయి ఎక్కడున్నావు? ఏం చేస్తున్నావు??'' అని అడిగాడు. విజయ్ టై సవరించుకుని నలిగి పోయిన నా దుస్తులను పరీక్షగా చూస్తూ. వాడికీ నాకూ మధ్యన ఎప్పుడూ ఉత్తరాలు లేవు.

''బెజవాడలో వుంటున్నానురా. పబ్లిక్‌హెల్త్‌లో టెంపరరీ ఉద్యోగం చేస్తున్నాను. అది పర్మనెంట్ కాదు... ఊడిపోదు. ఒంటెద్దు బండి నడకనుకో!'' అన్నాను తేలికగా నవ్వేస్తూ.

''జీతం ఎంత వస్తుందిరా ?''

''ఐదు వందలు !''

''అంతేనా ? పై సంపాదన ఏదయినా వుంటుందా ?''

''ఛ... ఛ... నేను అలాంటివి ఆశిస్తానని ఎలా అనుకున్నావురా ? వచ్చేదానితో సంతోషంగా గడిపేస్తున్నాను. అడ్డదారులు త్రొక్కడాన్ని నా మనసు ఎట్టి పరిస్థితులలోనూ అంగీకరించదు'' అన్నాను గర్వంగా.

అయితే నేను ఎక్స్‌పెక్ట్ చేసిన భావాలు ఎక్స్‌ప్రెస్ చేయలేదు నా మిత్రులు.

''ఏడిచావుపో ! బెజవాడలో ఐదు వందలతో,

ఎలా గడుపుతున్నావురా ? ఈ చిన్న ఊర్లో ఏడు వందలు జీతం కాక ఇంకా సంపాదిస్తూ అది అంతా చాలక నేనే బాధ పడుతున్నాను.''

అన్నాడు దినేష్ నన్నే పురుగును చూసినట్లు చూస్తూ. వాడి చూపులు నాకు గగుర్పాటును కలిగించాయి. వాడు అలా చూడాల్సిన అవసరం ఏమొచ్చిందా అని ఆశ్చర్యపోయాను.

''నీవు తీసుకోదలుచుకుంటే పై ఆదాయం ఉంటుందా నీకు ?'' అడిగాడు రంగస్వామి.

''అలా తీసుకోదలచుకుంటే నా జీతానికి రెండురెట్లు ఎక్కువగా కూడా సంపాదించుకోవచ్చు నేను సులభంగా. బట్ ఐ డోంట్ లైక్ టు గెట్ దట్ బ్లడీ ఇన్‌కం ఎండ్ ఐ డోంట్ వాంట్ దట్ ఇన్‌కం !''

నా ఈ మాటలు కూడా డేవిడ్‌ను తప్ప మరెవర్నీ ఇంప్రెస్ చెయ్యలేక పోయాయి.

''వీడు చెడే గాడిద ! వీడికి బాగుపడే లక్షణాలు ఎప్పుడూ లేవు. ఏం చేస్తాం ?'' అంటూ మా దగ్గర్నుండే కదిలి వెళ్లిపోయాడు రామ్మూర్తి. మరో ఐదు నిముషాలలో రంగస్వామి, విజయ్, దినేష్ ముగ్గురూకూడా వెళ్లిపోయారు మా దగ్గర్నుండి... మూడు సంవత్సరాల తరువాత కన్పించిన నాపై పెద్ద ఆసక్తిని కనపరచకుండా.

డేవిడ్ నేను మిగిలాము.

''ఐతే నీవేమీ మారలేదన్నమాట ! అందుకేరా నీవంటే నాకు ప్రాణం అయినా నిన్ను నాలుగు తన్నాలిరా ! నీకు ఎక్కడ ఎలా ప్రవర్తించాలో తెలియదు'' అన్నాడు డేవిడ్ నా బుజంమీద చేయివేసి నన్ను తన దగ్గరగా తీసుకుంటూ.

''ఏడిచావు ! అయినా నేనేం చేశానురా?'' అన్నాను.

''అదంతా తరువాత మాట్లాడుకుందాం కానీ లలిత లేచి నిలపడుతోంది చూడు... వెళ్లు... వెళ్లి మాట్లాడుతూ వుండు. నేనలా వెళ్లి ఇప్పుడే వచ్చేస్తాను !'' అన్నాడు డేవిడ్ నా భుజంమీద నుండి తన చేయి తీసేస్తూ.

నేను కళ్లతోనే వాడికి కృతజ్ఞతలు తెలిపేసి లలితవైపు దూసుకు పోయాను గబగబా.

* * *

''బి. ఎ. మూడు సంవత్సరాలూ మేం కలసి చదివాము. నా డియరెస్ట్ ఫ్రెండ్ రాజారావు !'' అంటూ ఆనందంగా పరిచయం చేసింది, లలిత తన స్నేహితురాళ్ళకు.

పరిచయాలయ్యాక తన మిత్రురాళ్ళవద్ద తాత్కాలిక సెలవు పొంది లలిత నావెంట పెళ్ళి పందిరి వెలుపలికి వచ్చింది. లలిత చేతిని నా చేతుల్లోకి తీసుకోవాలన్న కోరికను కష్టంమీద అణచుకున్నాను చుట్టూ వున్న మనుషులను చూసి.

''ఎలా వున్నావు లలితా ? ఆరు నెలలుగా నాకు ఉత్తరాలు వ్రాయకుండా మానేశావు. నేను ఏమయిపోవాలని అనుకున్నావు ?''

అని అడిగాను తన అందమైన నల్లని కళ్ళలోకి ప్రేమగా చూస్తూ.

లలిత నవ్వింది. భారీ వర్షం తరువాత నీరెండలో స్వచ్ఛంగా, క్రొత్తగా కన్పించే ప్రకృతి సౌందర్యంలా ఆమె ముహంలో నవ్వు మెరుస్తోంది. ఆ అందమైన నవ్వే నేను ఆమెను ప్రేమించేలా చేసిందని చెప్పవచ్చు మొదట్నుండీ.


''చూస్తున్నావుగా... బాగోలేనా ? నీవు మాత్రం ? మూడు సంవత్సరాలు దూరంగా వుండిపోయి నన్ను తప్పపడుతున్నావా?... ఈ మధ్యన నీకు ఉత్తరాలు వ్రాయకపోవడాన్కి ముఖ్యమైన కారణం ఏమిటో తెలుసా ? యం. ఎ. అయిపోగానే పి. హెచ్. డి. చేస్తున్నాను. శ్రీకృష్ణదేవరాయలు గారినాటి అడ్మినిస్ట్రేషన్ మీద రిసెర్చి చేస్తున్నాను. బుక్స్ సేకరించుకోవడానికే సమయం చాలలేదు ఇంతకాలం... చాల హర్రీగా, బిజీగా వున్నాను నిజానికి. మూడు నాలుగేళ్ళలోపే డాక్టరేట్ పొందాలని ప్రయత్నిస్తున్నాను. ఆ! అన్నట్లు ఈ పర్యాయం ఎలా వ్రాశావు యం. ఎ. పరీక్షలు ? ఈ పర్యాయం అయినా పోస్టుగ్రాడ్యుయేటువి అవుతావా ? కావా ?''

''ఉద్యోగ నిర్వహణలో క్షణం తీరికలేకుండా వున్నాను లలితా ! ఎక్కడ చదివాను ? అందుకే ఈ పర్యాయం పరీక్షలే వ్రాయలేదు. వ్రాసి మళ్ళీ పోయిందనిపించుకోవడంకన్నా మానెయ్యడం నయం అనిపించింది. లలితా ! నాలో ఓపిక నశిస్తోంది ! జీవితంలో థ్రిల్ తగ్గిపోతోంది ఏం చేయను ?'' అన్నాను నీరసంగా, కొద్దిగా ఇన్‌ఫీరియర్‌గా ఫీల్ అవుతూ.

ఆర్గండీ శారీలో అందంగా, నిండుగా నిలబడ్డ లలిత మొట్టమొదటసారి నావైపు కాస్త తేలిక భావంతో చూసింది.

''నీవు ఇంత అసమర్థుడుగా తయారవుతావని అనుకోలేదు రాజా ! ఓపికను పెంచుకో థ్రిల్ అదే వస్తుంది. నీవు ముసలివాడువు కాదుకదా ?'' అంది.

''నేను అసమర్థుడుగా మాత్రం తయారవను లలితా ! నాలో ఓపిక పెరగాలన్నా, నా జీవితానికి నిండుదనం రావాలన్నా, నా జీవితంలో థ్రిల్లింగ్ పెరగాలన్నా నీవు నా జీవితాన్ని పంచుకోవాల్సిందే ! నీవు నా అర్ధాంగివి అయిన నాడు నేను ఎంత ఎత్తుకైనా ఎదిగి పోగలను !'' - అన్నాను నమ్మకంగా, దృఢంగా.



''రాజా ! నీ జాబ్ పర్మనెంట్ అయిందా ?''

''లేదు లలితా ! ఇప్పట్లో అవుతుందన్న నమ్మకమూ లేదు. అవవచ్చు, అవకపోవచ్చు !''

''ఇప్పుడు జీతం ఎంత వస్తోంది ?''

''ఐదు వందలు !''

''అంతేనా ?! చూడు రాజా, బెజవాడలో ఐదు వందలు మాత్రం సంపాదిస్తూ, తాత్కాలిక ఉద్యోగం చేస్తున్నావు నీవు. ఇప్పుడు మనం పెళ్ళి చేసుకోవడం ఎలా సాధ్యమౌతుందంటావు ? ఎలా సుఖంగా బ్రతకగలం ?? పెళ్ళయిం తరువాత కూడా మనం పెద్దవాళ్ళ మీద ఆధార పడవల్సిందేనా ?''

''ఓహ్ అదా నీ భయం ? లలితా ! నీవు మాష్టర్ ఆఫ్ ఆర్ట్సువి, పి. హెచ్. డీ. చేస్తున్న దానివి. విజయవాడలో నీకో నాలుగువందల రూపాయల వచ్చే ఉద్యోగం దొరకకపోదు'' అన్నాను ఉత్సాహంగా.

''పెళ్ళయాక ఉద్యోగం చెయ్యడమా ? సారీ రాజా నాకు ఇష్టం లేదు. పెళ్ళయాక నేను హాయిగా కాలం గడపాలనుకుంటాను తప్ప ఉద్యోగం మొదలైన వేవీ చేయదలచుకోలేదు. నాకు వడ్డించిన విస్తరిలాంటి జీవితం కావాలి. నన్ను క్షమించు ఇంత నిర్మొహ మాటంగా చెప్తేస్తున్నందులకు !''

''అలా అయితే ఒక పని చేయవచ్చు మనం. మనం పెళ్ళి చేసుకునేద్దాము. నీ పి. హెచ్ డీ. అయిపోయే వరకూ నేను జాబ్ చేస్తాను ఆలోగా నాకు ప్రమోషన్ రావడమో, మరో మంచి జాబ్ దొరకడమో జరగకపోతే నీకు డాక్టరేట్ రాగానే మనం మా పల్లెకు వెళ్ళిపోదాము. ఎంత ప్రశాంతంగా, అద్భుతంగా వుంటుందో తెలుసా మా పల్లె ? మన జీవితాలు అంతకన్నా ప్రశాంతంగా గడచిపోతాయి.

నా భాగానికి వచ్చే భూమిని దగ్గర వుండి సాగు చేయించుకుంటే చాలు గెజిటెడ్ ఆఫీసరు కన్నా ఘనంగా బ్రతకవచ్చు నేను. విలేజిలో నీతో నా జీవితం పీస్‌ఫుల్ లైఫ్ విత్ బ్యూటిఫుల్ వైఫ్... ఆ !'' అని దీర్ఘం తీశాను.

''ఐ యాం సారీ రాజా ! విలేజి లైఫ్ అంటే నాకు పరమ బోర్ !''

''లలితా ! లలితా !!'' అని అనగారిగాను నీరసంగా.

''నీ ఉద్యోగం ఎదుగూ బొదుగూ లేనిది. ఇంతకాలంగా అక్కడ నీవేం చేశావు ? ఆ ఉద్యోగాన్నే పర్మనెంట్ చేయించు కోవడమో, లేదా మరో పర్మనెంట్ ఉద్యోగం మంచిది వెతుక్కోవడమో చేయలేక పోయావా ? ఇంతకూ ఇంత కాలంగా నీవేం సంపాదించావు ?''

లలిత ప్రశ్నల ధోరణి నాకు కొద్దిగా చీకాకును కలిగించింది. దాదాపు మూడు సంవత్సరాల తరువాత కలుసుకున్న మామధ్య సంభాషణ ఇలా సాగుతుందని నేను కలలో కూడా అనుకోలేదు. అయినా, ఓపికగా జవాబులు చెప్పాను లలిత ప్రశ్నలకు.

''లలితా ! ఇంత కాలంగా నేనేం చేశానా ? ఇంటి దగ్గర్నుండీ ఒక్క రూపాయి అయినా తెప్పించుకోకుండా స్వతంత్రంగా యం. ఎ. చేశాను ప్రయివేటుగా... ఉద్యోగం చేస్తూనే !. డిగ్రీ పొంద లేక పోయాననుకో అది వేరే విషయం.

లైఫ్‌లో ఎన్నిరకాల కష్టాలు వుంటాయో,



# అడ్డదారులు

వాటిని ఎలా అధిగమించవచ్చో ప్రాక్టికల్‌గాకూడా నేర్చుకున్నాను. రోజుకు ఎంత మినిమమ్ ఖర్చుతో మెయింటెయిన్ అవగలమన్నది కూడా అవసరం వచ్చినప్పుడంతా ప్రాక్టీసుచేసి తెలుసుకున్నాను. పరిస్థితులకీ, పరిసరాలకీ ఎలా అనుగుణంగా సర్దుకు పోవాల్సిందీ కూడా తెలుసుకున్నాను.

కాకితో కబురంపినా వందలూ, వేలూ నవ్వుతూ పంపగల అన్నయ్య, తల్లిదండ్రులూ వున్నా ఎవరినీ ఏమీ అడగకుండానే ఈ మూడేండ్లు హ్యాపీగా గడిపివెయ్యగలిగినందుకు గర్వంగా కూడా వుంటుంది నాకు. ఇది అందరికీ సాధ్యం అయే పనికాదు లలితా! ఇలాంటివి నేర్చుకోవడాన్కి, ఇంప్రూవ్ చేసుకోవ డాన్కి ముందు మైండ్ వుండాలి, ఊహ, ముందు చూపు వుండాలి. ఏది మంచిది అని తెలియడమే కాదు, దానికోసం ఆ మంచిదారిలో నడవగలగాలి అనే తపనకూడా వుండాలి. ఇలా ప్రతి ఒక్కరూ నేర్చుకున్ననాడు ప్రపంచంలో నిరుత్సాహం, నిరాశ, బాధ మొదలైనవి ఉండకపోవచ్చని నా నమ్మకం. నిజం చెప్పాలంటే ఈ మూడేండ్లలో ఎంతో నేర్చుకున్నాను నేను. అయినా ఇంకా ఎంతో నేర్చుకోవాల్సిందికూడా వుంది.

ఇక ఉద్యోగం ఎందుకు పర్మనెంట్ చేయించుకో లేదు అంటావా ? రూల్సు న్యూస్ పేపర్లలో, గవర్నమెంటు ఆర్డరు కాగితాలనబడే జి. వో. లలో ఇరుక్కుని వుంటాయి తప్ప చిన్న చిన్న ఉద్యోగుల వరకూ వాటంతట అవి రావు. బరువులు పెట్టి లేదా ఇన్‌ఫ్లూయన్స్ ఉపయోగించి ఆ రూల్సును నాకు దగ్గరగా తెప్పించుకుని పనిచేయించుకోవడం అనేది నా వ్యక్తిత్వానికి విరుద్ధమైన విషయం. అందువలన నా జాబ్ పర్మనెంట్ కాలేదు. ప్రమోషన్లు అంతకన్నా రాలేదు.

ఇక... ఇంకో పర్మనెంట్ ఉద్యోగం ఎక్కడ సంపాదించుకోను ? ప్రస్తుతం ఇండియాలో ఉద్యోగాలు కుప్పలు తిప్పలుగా పడివుండడంలేదు. నేను ఇంతకాలంగా సంపాదించింది ఏమిటంటావా ? మంచివాడు, నిజాయితీపరుడు, సిన్సియర్ అండ్ హానెస్ట్ పర్సన్ అన్న పేరు. నాకా తృప్తి చాలు.'' అన్నాను.

రెండు నిముషాలు నిశ్శబ్దంగా గడచిపోయాయి.

''తృప్తి చాలు బాగానేవుంది. కానీ రాజా, ఈ మంచిపేరు వల్ల ఏమిటి లాభం ?'' అంది లలిత కాస్త నిరుత్సాహంగా.

'లలితా... లలితా... లలితా... నీవేనా ఇలా మాట్లాడుతున్నది ?' అని అనుకున్నాను.

దాదాపు నాలుగు సంవత్సరాల క్రితం, కాలేజి వార్షికోత్సవంనాడు స్టేజి ఎక్కి 'దేశ రక్షణ — మన కర్తవ్యం' అన్న అంశంమీద 'నిజాయితీ' అన్న విషయాన్ని ఆధారం చేసుకుని అరగంటపాటు అనర్గళంగా మాట్లాడిన నా మెడలో పూలహారం వేసి స్టేజిమీద, అన్ని వందలమంది విద్యార్థుల ముందు నన్ను కౌగలించుకున్నంత పని చేసిన లలిత రూపం మెదిలింది నా మనసులో.

ఆ ఇంప్రెషన్ అంతా ఏమయిపోయిందో ? నా మనసు సుత్తిదెబ్బలు తిన్నట్లుగా తయారయింది.

గత రోజు బెజవాడలో బయల్దేరి వచ్చేటినుండీ వుండిన ఉద్రేకమూ, ఊహలూ తారుమారయి పోతున్నట్లనిపించింది నాకు.

రైలు ఎక్కే ముందూ, ప్రయాణం చేస్తు న్నంతసేపూ రకరకాల ఊహలతో మునిగి తేలాను 'రైలు దిగగానే లలితను కలుసుకుంటాను. తను నా చేయి పట్టుకుని అలా పార్కులో మరెక్కడికో తీసుకెళ్ళి కూర్చోబెట్టి బోలెడు కబుర్లు చెబుతుంది. ఆపై లలిత ఒడిలో తల పెట్టుకుని కాసేపు పడుకోవాలి. తరువాత చెట్టా పట్టాలేసుకుని వెళ్లవచ్చు రాధ పెళ్లికి...' ఇలా సాగాయి నా ఊహలు.

'అబ్బ ! ఊహలు ఎంత అద్భుతంగా వుంటాయి?' అనుకున్నాను, వాస్తవంలో లలిత సమక్షంలో అలాంటి ఆనందం పొందలేక పోయిన నేను.

''అయితే మన పెళ్ళి యింకా...'' అంటూ ఏదో చెప్పబోతున్నాను. కాని నా మాట మధ్యలోనే తుంచేసింది ఆమె.

''ముందు జీవితంలో స్థిరపడు రాజా ! ఆపై ఆలోచిస్తాము !''

''ఒకవేళ... జీవితంలో స్థిరత్వం అని నీవను కుంటున్న దాన్ని నేను సంపాదించుకో లేకపోతే ?''

''నేనేం చేయను రాజా ?''

''లలితా నా ప్రేమ...కాదు మన ప్రేమ...'' అనబోతున్నాను. అంతలోని కొంపలు మునిగినట్లు పరిగెత్తుకొచ్చిన లలిత మిత్రురాళ్లు ఆమెను పెళ్లి పందిట్లోకి లాక్కుపోయారు గబగబా.

నా మాటలు నా గొంతులోనే అణగారి పోయాయి.

నిరుత్సాహంగా లోపలికి అడుగులేస్తున్న నాకు చిన్న పొడిదగ్గు విన్పించింది ప్రక్కగా. నీరసంగా తల త్రిప్పి చూశాను.

ప్రక్కనున్న బెంచీమీద కూర్చుని వున్నాడు చిరునవ్వుతో డేవిడ్ !

డేవిడ్ చిరునవ్వు నవ్వితే చాల బావుంటాడు. వాడి నల్లటి ముఖంలో మెరుపులా మెరిసే తెల్లని, చక్కటి పలువరసా, వాడి అందమైన కర్లింగుల హెయిర్ స్టయిలూ ఎలాంటి వారినైనా ఆకర్షించి ఆకట్టుకుంటాయి.

''నీవో ఇడియట్‌విరా !'' అన్నాడు వాడు నవ్వుతూనే —

''నీకేమొచ్చిందిరా ... ? నన్ను చివాట్లతో సహస్ర నామార్చన చేస్తున్నావు కన్పించిన దగ్గర్నుండీ'' అంటూ వాడి ప్రక్కన కూలబడ్డాను.

''చెపుతాను. అయితే ఇక్కడకాదు, భోజనం చేసేశాక మా ఇంటికి వెళ్దాము. అప్పుడు చెపుతాను'' అన్నాడు డేవిడ్.

''భోజనం అయిన తరువాత నేను లలితతో చాలసేపు మాట్లాడాలిరా !''

''ఏడిచావు. లలిత నీకా అవకాశం ఇప్పుడే ఇచ్చేటట్లు లేదులే !''

''ఎందుకురా ? ఏమిటి కారణం ?'' అన్నాను కొంచెం గాభరాగా.

డేవిడ్ ఏదో చెప్పబోయాడు. ఇంతలో అతన్ని ఎవరో పిలిచారు వెలుపల్నుండీ.

"ఉండరా బాబూ, పది నిముషాలలో వచ్చేస్తాను !" అంటూ వెళ్ళాడు డేవిడ్.

నేను ఓ సిగరెట్ వెలిగించుకుని చుట్టూ చూశాను.

కొంచెం దూరంలో రామ్మూర్తి, విజయ్ నిలుచుని నీట్‌గా డ్రెస్ చేసుకునివున్న యువకులతో ఏదో చర్చిస్తున్నారు. ఇంకో దగ్గర రంగస్వామి ఎవరో ఇద్దరు అమ్మాయిలతో ఉత్సాహంగా కబుర్లు చెపుతున్నాడు. వధూవరులు కూర్చున్న చోటికి కాస్త వెనుకగా లలితా, ఇంకో ఇద్దరమ్మాయిలూ, దినేష్, ఇంకో యువకుడూ నిలబడి ఏదో విషయం మీద వాదోపవాదాలు చేసుకుంటున్నారు. రాధ తన జీవితాన్ని పంచుకోవడం ప్రారంభించిన భాగస్వామి వైపు ఓరగా చూస్తోంది ... చిరునవ్వుతో, సగం సిగ్గుతో.

ఎక్కడ చూసినా ఉత్సాహం, ఆనందం, తృప్తి తాండవిస్తున్నాయి.

హఠాత్తుగా నా మనసు శూన్యంగా తయారయింది. అంతమంది మధ్య నేను ఒక్కణ్ణే ఒంటరివాడుగా, ఎవరికీ ఏమీ కాకుండా చీకటిలో నిలిచిపోయిన బికారివాడుగా అన్పించసాగింది నాకే. ఈ ఒంటరితనం, నిరుత్సాహం నాకు క్రొత్త కాదు. ఏ కారణంచేతో కొద్దికాలంగా ఏ ఫంక్షన్‌కు వెళ్ళినా, ఏ డిన్నర్‌కు వెళ్ళినా, ఏ పెళ్ళికి వెళ్ళినా, ఇలాంటి అకేషన్‌కు దేనికి వెళ్ళినా నా పరిస్థితి ఇంతే ! ఎన్నో విషయాలలో ఎన్నో విజయాలను సాధించిన నేను ఈ ఫీలింగ్‌ను మాత్రం ఎందుకో జయించలేకపోతున్నాను.

అయితే నేను ఎప్పుడూ దీన్ని గూర్చి పట్టించుకునేవాణ్ణి కాను. కానీ, ఈ అకేషన్ వేరు.

రాధ పెళ్ళికుమార్తె స్థానంలో ఉంది కాబట్టి ఆమెకు ఎవర్ని గూర్చి పట్టించుకునే అవకాశమూ; కంపెనీ ఇవ్వగల సమయమూ లేదు.

కానీ తక్కిన వాళ్ళు ?

యూనివర్శిటీలో చాలామంది స్టూడెంట్లు "విత్‌అవుట్ రాజారావ్ దేరీజ్ నో దినేష్‌బాబు !" అనేవాళ్ళు ఆ రోజులలో. నన్ను వదిలి దినేష్ ఒక్క నిముషం గడిపేవాడు కాడు. భోజనం, టిన్, కాఫీ, సిగరెట్ ఏదయినా కలసి తీసుకోవాల్సిందే. కాలేజీకి, సినీమాలకు, షికార్లకు ఎక్కడికైనా కలసి వెళ్ళాల్సిందే ! ఒకే కంచంలో తిని, ఒకే మంచంలో పడుకునే స్నేహం అంటారే... అదే !

యూనివర్శిటీ కల్చరల్ అసోసియేషన్‌లో ప్రముఖ స్థానాలలో, ఎప్పుడూ కలిసే వుండేవాళ్ళం నేనూ రామ్మూర్తీ. ఏ నాటకం జరిగినా, ఏ చర్చ జరిగినా అందులో మా పాత్రలూ, మా ఉపన్యాసాలూ వుండి తీరాల్సిందే. ప్రతి అకేషన్‌లోనూ మా ఇద్దరికీ ఏదో ఒక స్పెషలైజ్‌డు వర్కు వుండి తీరేది. ఎన్నో సందర్భాలలో మా ఇద్దరికీ కలిపి ఒకే బహుమతిని ఎన్నోసార్లు ఇచ్చారు యూనివర్శిటీ వాళ్ళు. అంత దగ్గర సంబంధం వుండేది మా మధ్యన !

ఇక స్పోర్ట్సు విషయంలో నేను లేనిది విజయ్ లేడన్నమాటే. నేను లేకపోతే ఏ గేంలోనూ తను అడుగు పెట్టేవాడే కాదు విజయ్ !

రంగస్వామికి నేను పర్మనెంట్ పి. ఏ. ఆ రోజులలో. వాడి ప్రియురాలు జానకికి లవ్ లెటర్స్ వ్రాసి ఇవ్వడం నా మొదటి డ్యూటీ. వాటిని వాడు కాపీచేసి ఆమెకు పంపుకునేవాడు. వాడు ఆమెను ఎక్కడ, ఎప్పుడు, ఎలా కలుసుకోవచ్చో, ఎలా ఆమె ప్రేమను సంపాదించుకోవచ్చో మొదలైన వాటినంతా చూడాల్సిన బాధ్యత నా రెండవ డ్యూటీగా వుండేది. ఆ ఏర్పాట్లన్నీ ఎంతో సిస్టమాటికల్‌గా చేసేవాణ్ణి ఆ రోజులలో. నా కృషి లేకపోతే జానకితో వాడి పెళ్ళి జరిగేదే కాదని అందరూ అన్నారు కూడా వాడి పెళ్ళినాడు. అది నూటికి నూరుపాళ్ళూ నిజం కూడా !

లలిత... నా ప్రాణేశ్వరి, నా హృదయేశ్వరి, నా సర్వస్వం... లలిత... లలిత కూడా ఆ రోజులను మరచిపోయిందా ? కాలేజి టూర్ వెళ్ళినప్పుడు... యమునానది ఒడ్డున, వెన్నెట్లో చెట్టాపట్టా లేసుకుని చేసిన షికార్లనూ, అజంతా గుహల వెలుపల కళ్ళతోనే చెప్పుకుని, చూపులతోనే తెలుపుకున్న నిర్ణయాలనూ తను మరచిపోయిందా ?


కాలేజి అక్టివిటీస్‌లో నేను చూపిన ప్రతిభ, పొందిన ప్రశంసలు ... అప్పుడు తన కళ్ళలోని మెరుపులూ, తను ఇచ్చిన ప్రోత్సాహం ... డిగ్రీ అయిపోగానే నేను జీవితంలో థ్రిల్లింగ్‌ను వెతుక్కుంటూ బయల్దేరే ముందు ... అంటే మేము విడిపోయేముందు చేసుకున్న నిర్ణయాలూ ... అన్నీ మరచిపోయిందా !

"అసంభవం !" అంటూ పైకే గట్టిగా అనేశాను, ఆలోచనలలో మునిగిపోయి నన్ను నేను మరచిపోయి.

చుట్టుప్రక్కల ఉన్నవారిలో చాలమంది నాకేసి విచిత్రంగా చూశారు.

సిగ్గుపడిపోయి తలవంచుకున్నాను కొద్దిక్షణాలు.

# ఇవేమన పద్యాలు



# డాక్టర్ సలహాలు



డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

### కె. కె. – అనకాపల్లి

నా వయస్సు 21 సం॥లు. అవివాహితను. 2 సం॥ల క్రితం టి. బి. వచ్చింది. అప్పటి నుండి నెలనెలా బహిస్టు రావడంలేదు. రెండుసార్లు మాత్రలు వాడాను. నా కంప్లైంట్‌కి బహిస్టు నెలనెలా రాకపోవటానికి సంబంధం ఏదైనా ఉందా!

★ క్షయ రోగం గర్భాశయానికి వచ్చిన వారికీ, క్షయ రోగంవల్ల అనీమియా శరీర క్షీణత్వం ఎక్కువగా ఉన్నవారికి ఇలా జరిగే అవకాశం ఉంటుంది. అనీమియా ఉన్నదీ లేనిదీ రక్తంలోని హిమోగ్లోబిన్ శాతం పరీక్షించటంవల్ల తెలుస్తుంది. ఉన్నట్లయితే ఇనుప ధాతువుగల మాత్రలు కొన్నాళ్ల పాటు వాడవలసి ఉంటుంది. మీ రోగానికి తగిన మందులు తీసుకొంటే బహిస్టు అవటం కూడా దానంతట అదే సర్దుకుంటుంది.

### పి హెచ్.డి.పి. విజయవాడ.12

కళ్ళజోడు పెట్టుకునే వాళ్ళకు కళ్ళ దగ్గర కాయలు ఏర్పడుతున్నది. కళ్ళజోడు పెట్టుకోవలసి వస్తే కాయలేర్పడకుండా ముందు జాగ్రత్తలు ఏమి తీసుకోవాలి ?

★ కళ్ళజోడు పెట్టుకొనే వాళ్ళందరికీ కాయలేర్పడటం జరుగదు. కళ్ళజోడు ఫ్రేం వత్తిడికి కీలాయిడ్స్ ఏర్పడేతత్వం ఉన్న వారికి మాత్రం ఇలా జరుగుతాయి.

ఈ తత్వం ఉన్నవారు కాన్‌టాక్ట్ లెన్సులు వైద్యుల సలహా ప్రకారం వాడవచ్చును.

### కె. బి. కె. . బెర్‌హంపూర్

రాత్రి పడుకొనే ముందు పసుపు త్రాగితే మంచిదా లేక చెడుపా ? పసుపునీరు రోజూ త్రాగితే జాండిస్ వస్తుందా ?

★ పసుపు ఎందుకు త్రాగాలో నాకు అర్థం కావటం లేదు. పసుపు నీరు త్రాగటానికీ జాండిస్ రావటానికీ సంబంధం లేదు.

### ఎ. కె కె. – కింకిపాడు

నాకు ఎడమ కాలిమీద గోధుమవర్ణపు మచ్చ లేర్పడ్డాయి. 4 సం॥ అయినది. 1 సం॥ నుండి బెట్‌నొవేట్ ఎన్. క్రీము వాడాను. దురద మాత్రం తగ్గింది. మచ్చ పోలేదు.

★ ఫంగస్ ఇన్‌ఫెక్షన్‌వల్ల ఏర్పడిన మచ్చలు కొంతవరకు మాత్రమే రంగు తగ్గే అవకాశం ఉంటుంది. పూర్తిగా మానటానికి మందులు వాడటం అనవసరం. పై పూతగా కొన్ని రోజుల పాటు బెంజాయిక్ యాసిడ్ వాడిచూడండి.

### ఆర్ ఆర్. – యలమంచిలి

నాకు ఓపన్‌హార్టు ఆపరేషన్ చేశారు. 1 సం॥ అయింది. ఆపరేషన్ చేసిన దగ్గర కొయ్య కండ పెరిగింది. తగ్గటానికి ఏమయినా టాబ్లెట్సుగాని, ఆయింట్‌మెంట్‌గానీ ఉంటే చెప్పండి ?

★ ఈ కొయ్య కండలను కీలాయిడ్స్ అని అంటారు. వీటిని పోగొట్టడానికి మందులుగాని ఆయింట్‌మెంట్లుగాని లేవు. ఏదైనా చేస్తే ఇంకా పెరిగే అవకాశం ఉంటుంది.

---

'ఇది అణుయుగం. ఇందులో ఎన్నో వింత మార్పులు సంభవిస్తున్నప్పుడు మానవుల మనసులలో వచ్చే మార్పులు ఏపాటి ?' అనుకున్నాను భారంగా నిశ్వసిస్తూ.

"భోజనాలకు రండి !"

ఎవరో వచ్చి అందర్నీ పిలుస్తున్నారు. అందరూ గుంపులు గుంపులుగా భోజనాలు వడ్డింపబడుతున్న ప్రదేశానికి వెళ్తున్నారు. నన్ను ఎవరూ పిలువలేదు. నాకూ వంటరిగా అంతమంది మధ్యకు వెళ్ళాలనీ అన్పించలేదు. వంటరితనంతో, శూన్యమైన మనసుతో బాధపడుతూ ఈ ఇన్‌ఫీరియారిటీ ఫీలింగ్‌ను అధిగమించడం నేర్చుకోవాలి' అనుకుంటూ కూర్చున్నాను సిగరెట్లు తగలేస్తూ.

చాల నిముషాలు భారంగా గడిచాయి. ఫస్ట్‌బ్యాచ్ అయిపోయింది. సెకండ్ బ్యాచ్ భోజనాలకు కూర్చోబోతున్నారు. కానీ నేను కూర్చున్న చోటు నుండీ లేచే ప్రయత్నం చేయలేదు.

నేను నాలుగవ సిగరెట్ పారవేసి ఐదవది వెలిగించుకోబోతుండగా రంగస్వామి వచ్చాడు నేను కూర్చున్న వైపు. తృప్తిగా భోంచేసి వచ్చాడు కాబోలు భుక్తాయాసంతో దొర్లుతున్న రోడ్డు రోలరులా వచ్చాడు నెమ్మదిగా జేబురుమాలుతో చేయ్యా, మొహమూ తడుముకుంటూ.

నా చేతిలోని సిగరెట్ పాకెట్‌ను వాడివైపు చూపాను సిగరెట్ ఆఫర్ చేస్తూ.

"నేను గోల్డ్ ఫ్లేక్ ఫిల్టర్ కింగ్స్ తప్ప వేరే కాల్చనురా !" అని నిర్లక్ష్యంగా అంటూ జేబులోంచి

## అడ్డదారులు

సిగరెట్ పాకెట్ తీసి ఓ సిగరెట్ నోట్లో ఉంచుకొని వెలిగించుకుంటూ వెళ్ళిపోయాడు వాడు. 'భోంచేశావా ?' అని మర్యాద కోసం అయినా అడగలేదు. కనీసం నాకో సిగరెట్ ... తన బ్రాండుది ఆఫర్ చెయ్యలేదు.

'ఒరేయి రంగస్వామీ, నీవు జానకిని ప్రేమించేస్తూ, నన్ను నీ విరహ బాధతో వేధించివేస్తూ నా సిగరెట్లు ఎన్ని వేలు తగలేసి వుంటావో మరచిపోయావా ?' అనుకున్నాను నేను వాడు వెళ్ళినవైపు చూస్తూ. ఆ రోజులలో జానకికి వాడు ఉత్తరాలు వ్రాసుకోవడం కోసం ఖరీదైన లెటర్ హెడ్లూ, ఖరీదైన రంగురంగుల సిరాలూ, ఖరీదైన గ్రీటింగ్ కార్డులూ కూడా నేనే కోనాల్సి వచ్చేది.

రెండు మూడు నిముషాల తేడాలో దినేష్, రామ్మూర్తి, విజయ్ ఇంకా కొందరు పాత పరిచయస్తులూ భోంచేసి వచ్చేశారు. అయితే నాకేసి ఎవరూ రాలేదు నన్ను చూసినా. అది సాధారణ విషయమే కావచ్చు బహుశా ! కానీ నేను బాధతో తలవంచుకున్నాను కొన్ని నిముషాలు. ఎందుకో నాకే తెలియదు సరిగ్గా.

మళ్ళీ నేను తల పైకెత్తబోతోండగా నా భుజం మీద చేయి పడింది మృదువుగా.

"ఏమిట్రా బాధ పడుతున్నావా ?" అని అడిగాడు డేవిడ్.

"అబ్బే... లేదు... అయినా బాధ ఎందుకూ?"

తడబడ్డాను నేను బయటపడిపోయినందుకు కొద్దిగా సిగ్గుపడుతూ.

"ఏడిచావు పద ! వెళ్ళి భోంచేద్దాము. నాకు చెడ్డ ఆకలిగా ఉంది !" అంటూ నా చేయిపట్టి లాక్కుపోయాడు డేవిడ్.

వడ్డనలు జరుగుతున్న ప్రదేశానికి కొంచెం ఇవతలగా వధూవరులు నిలబడివున్నారు. వారి దగ్గర ఆగాడు డేవిడ్.

రాధకు నేను హృదయపూర్వకంగా శుభకాంక్షలు తెలిపాను. రాధ నన్నూ, డేవిడ్‌నూ తన భర్తకు పరిచయం చేసింది నన్నో ఆర్టిస్టుగానూ, డేవిడ్‌ను వర్ధమాన రచయితగానూ తెలుపుతూ. ఆమె భర్త చాల ఆనందంగా ఫీల్ అయ్యాడు మేం తనకి పరిచయం అయినందుకూ, రాధ కాలేజిమేట్సు అయినందుకూ.

మండుటెండలో వచ్చిన వాడికి చల్లని నీళ్ళు దొరికినట్లు కొద్దిగా సంతోషం కలిగింది నాకు. 'రాధ మనస్తత్వంలో మార్పులేదు' అనుకుని కొంచెం ఆనందపడ్డాను.

ఉదయం నుండీ ఏమీ తినకుండా ఉండిపోవడం వలనా, ఆకలి అయ్యీ అయ్యీ నిలిచిపోవడం వలనా నాకు భోజనం సహించనేలేదు.

భోజనం అయిందనిపించుకుని ఆటోలో బస్టాండుకు వెళ్ళాము నేనూ, డేవిడ్. అక్కడ తెలిసినవాళ్ళ కొట్లో ఉంచివుండిన నా సూట్‌కేస్ తీసుకుని డేవిడ్‌వాళ్ళ ఇంటికి వెళ్ళాము అదే ఆటోలో.

(ఇంకా వుంది)

# అడ్డదారులు

**పెద్దకథ**

**టి.ఎస్.ఏ.కృష్ణమూర్తి**

స్నానం చేసి బట్టలు మార్చుకుని డేవిడ్‌వాళ్ళ అమ్మగారు ఇచ్చిన కిచిడీ కొద్దిగా తిని, మ్యాంగో జ్యూస్ త్రాగేసి డేవిడ్ గదిలో మంచంమీద ాలాను

"నీవో ఫూల్‌వి రా!" అన్నాడు డేవిడ్ నా పక్కనే వచ్చి కూర్చుంటూ

"ఏమిట్రా నీ డొంకతిరుగుడు? కన్పించిన ్గర్నుండీ తిడుతూనే వున్నావు ?" విసుక్కున్నాను ను

"ఒరేయి ఇది ఆకాశానికి నిచ్చెనలు వేయాల్సిన ాలమురా! ఈ కాలములో వ్యక్తిగతమైన విలువలకు ావాలకు విలువనిచ్చే వాళ్ళు అరుదు, డాబూ, ర్పాలకే ప్రాధాన్యత ఎక్కువ అందుకే నిన్ను డియట్ అనడం !" అన్నాడు వాడు

వాడు చెపుతున్నది ఏమిటో సగం అర్థం యింది, సగం అర్థం కాలేదు సరిగ్గా

"అయితే నేను ఏంచేసి ఉండాల్సింది ?" అని డిగాను చాల కోపంగా

"చాలసేసి వుండాల్సింది ! బస్ దిగంగానే ళ్ళికి పరిగెత్తుకు రాకుండా ఇక్కడికి వచ్చి, ట్‌గా గెడ్డం గీక్కుని, స్నానంచేసి, నీ సూట్ స్‌లో తెచ్చుకున్నవే ఆ బట్టల్లోని ఆ కొరియా ంటు, జపాన్ సిల్కు షర్టు ఇన్ షర్టు చేసి ెడుక్కుని, నీట్‌గా టై కట్టుకుని ట్రెంగా, ాందాగా వచ్చి వుండాల్సింది అరగంట ఆలస్యంగా యినా

జీతం ఏడువందలనీ, టి ఏ వగైరాలు రెండు ందలకు పైగా వస్తాయనీ చెప్పి వుండాల్సింది ద్యోగం త్వరలో పర్మినెంట్ అయిపోయి ఓ పమోషన్ వస్తుందని కూడా చెప్పి వుండాల్సింది ా ఎన్నో చెయ్యాల్సింది !" అన్నాడు డేవిడ్ వధానంగా

"ఏడిచావు ! అంత ఆత్మవంచన చేసు వడమా !"

"ఒక రచయితగా నేను ఇలా చెప్పకూడదేమో నీ, నా మిత్రుడుగా ఇలా చెప్పడంలో తప్పలేదు ంతమంది మధ్య వంటరితనంగా బాధ అనుభ ంచడం కన్నా కొద్దిగా ఆత్మ వంచన చేసుకోవడం ంచిది కాదూ ?

అసలు ఆ వెధవలలో నీకన్నా తెలివైనవారూ, జాయితీపరులూ ఉన్నారని అనుకోవడం భ్రమ కానీ

**(గత సంచిక తరువాయి)**

వాళ్ళు అడ్డదారులు త్రొక్కడమేకాదు ఆత్మవంచన చేసుకుంటూ కూడా ఎంత హ్యాపీగా ఉన్నారో చూస్తే నాకు ఆశ్చర్యంగా వుంటుంది నీవు కొద్దిగా నేను చెప్పినట్లుగా ప్రవర్తించి వుండి వుంటే ఇంత దూరం వచ్చినందుకు తృప్తిని అయినా మిగుల్చుకుని వెళ్ళివుండేవాడివి నీవు చాల సున్నితమైన మనస్తత్వం కలవాడివి అందుకే నీవు ఎంత హర్టు అయ్యావో నాకు ఒక్కడికే తెలుసు !"

డేవిడ్ మాటలలో నాకు అర్థంకాని నిజం ఏదోవుంది అందువలననే నేను ఆలోచనలో పడి పోయాను.

"నీకు మిత్రుడుగా నేనిచ్చే సలహా ఇంకోటుంది రా నీవా టెంపరరీ ఉద్యోగం వదిలెయ్యి సాధ్యమైనంత త్వరలో నీలాంటి వాళ్ళు గవర్నమెంటు ఉద్యోగంలోకన్నా ప్రయివేట్ ఫర్మ్‌లలోనే వృద్ధి చెందగలరు త్వరత్వరగా. నిజాయితీ పరులకు ప్రయివేటు ఫర్మ్సలో ఉన్నన్ని అవకాశాలు గవర్నమెంటులో వుండవు నిజానికి గవర్నమెంటు సర్వీసులో గుర్రమూ, గాడిదా రెండూ ఒక్కటేనని నా అభిప్రాయం." అన్నాడు డేవిడ్ మళ్ళీ తనే

వాడా సలహా ఎందుకిచ్చాడోకానీ ఆ సలహా నా బుర్రలో పదిలంగా నాటుకుంది ఆ క్షణాలలోనే

"నీ సలహా గుర్తుంచుకుంటానురా ఇంకో విషయం ఈ పర్యాయం నేను వీరందరి మధ్యకూ రావాలనుకుంటే వీరందరికన్నా మంచి పొజిషన్‌లో ఉంటే తప్ప రాను!" అన్నాను డేవిడ్ చేయి అందుకుని ప్రేమగా నొక్కుతూ

ఏ కారణం చేతనైనా డేవిడ్ ఊర్లో లేకుండా వుండి, నాకు కన్పించకుండా పోయివుంటే నాకు తప్పక వెర్రెత్తిపోయి వుండేది

వాడి చేతిని ఎంత నొక్కినా నాకు తృప్తి కలగ లేదు ప్రేమంతా పైకి ఒలకబోయక పోయినా నిజానికి డేవిడ్ ఎప్పటికి మార్పుచెందని కల్తీలేని నిజమైన మిత్రుడు స్నేహం విలువ వాడికి తెలిసినంత బాగా మరెవరికీ తెలియదేమో ?

ఇది మరీ వింత ప్రపంచం లేకపోతే ఇంత ప్రేమను హృదయం నిండా నింపుకుని, స్నేహం కోసం ప్రాణం ఇవ్వగల మనస్తత్వం కలిగిన డేవిడ్ విప్లవ రచయిత ఎలా అవుతాడు ?

"రచయితలు రెండు వర్గాలుగా వున్నారు ప్రజలను కారకంపులతో వాతలుపెట్టి, కొరడాలతో కొట్టి తట్టి నిద్రలేపే రచయితలు ఒక వర్గం వారయితే, ప్రజలని హాయిగా జోకొట్టి నిద్రపుచ్చి అందమైన కలలు కనమని చెప్పే రచయితలు రెండో వర్గంవారు " అన్నాడు ఒక రచయిత

అయితే మన ప్రజలు రెండోవర్గం రచయితలను ఆదరించినంత గొప్పగా మొదటి వర్గం వారి ఆదరించరు అందుకే కాబోలు మొదటి వర్గాని చెందిన రచయిత అయిన డేవిడ్ తగిన గుర్తింపును పొందలేకపోయాడు ఇంతవరకూ కూడా !

* * *

"లలితా ! నేను తిరుమలా ఎక్స్‌ప్రెస్‌లో బెజవాడకు వెళ్ళిపోతున్నాను !" అన్నాను

"గుడ్ రాజా ! వెళ్ళగానే ఉత్తరం వ్రాయి అన్నట్లు రెండ్రోజులు ఉండకూడదూ ?" అంది లలిత ఆమె స్వరంలో ప్రేమకన్నా నిర్లక్ష్యం ఎక్కువగా ధ్వనించింది

"లలితా ! నిన్ను ఎంత ప్రేమించాను ? ఎంత ప్రేమిస్తున్నాను ?" ఆక్రోశించింది నా మనసు

అయినా మౌనంగా నిలబడ్డాను ఆమె ముందు కొద్ది నిముషాలు కనీసం తమ ఇంటికి ఆహ్వానిస్తుందేమోనన్న ఆశ ఏ మూలనో కొట్టుమిట్టాడుతోంది నా మనసులో

"సరే రాజా ! నీకు శెలవు లేదుకాబోలు విష్‌యూ ఆల్ ది బెస్ట్ యం ఎ పూర్తిచెయ్యి ఈ పర్యాయం జాబ్ పర్మనెంట్ చేసుకో ! అంత వరకూ నేను ఎదురుచూస్తుంటాను !" అంది మళ్ళీ తనే అయితే ఈ పర్యాయం నా చేతిని తన చేతుల్లోకి తీసుకుని కొద్దిగా నొక్కింది

"థాంక్స్ లలితా ! యం ఎ అగదు ఈ పర్యాయం జాబ్ విషయం చెప్పలేను గుడ్‌బై లలితా !"

"గుడ్‌బై రాజా !"

"లలిత ఇంట్లోకి వెళ్ళిపోగానే నేను డేవిడ్ ఇంటికేసి సాగిపోయాను దారిలో నాలుగు కన్నీటి చుక్కలు రాలిపోయాయి నా కళ్ళనుండీ ఒకదాని తరువాత ఒకటిగా ఎందుకో తెలియదు !

* * *

మానవ జీవితంలోని మలుపులు చిత్ర విచిత్రంగా వుంటాయి ఒక్కోసారి ఓ చిన్న సంఘటన కూడా ఓ పెద్ద మలుపుకు దారితీస్తుంది

రాధ పెళ్ళికి వెళ్ళివచ్చిన నాలో చాల మారు వచ్చింది.

సహజంగా నేను చేసే ప్రతిపనీ నిర్దిష్టంగా చేయడం నాకు అలవాటు ఆ అలవాటును ఇంకా అభివృద్ధి పరచుకోవడమేకాక నిరుత్సాహం అనేది నాలో ఏకోశానా లేకుండా చేసుకున్నాను

రోజులు గడిచిపోతున్నాయి చకచకా పరీక్షలు దగ్గర పడ్డాయి బాగా దీక్షగా సబ్జక్టులు స్టడీచేసి యం ఎ ఎక్జామ్స్ వ్రాసేశాను ఆంధ్రా యూనివర్సిటీకి

నాకేదయినా మంచి జాబ్ దొరికితే చూడమని దేశంలో ఎక్కడెక్కడో స్థిరపడ్డ నా పాత పరిచయస్థులకూ, స్నేహితులకూ అందరికీ ఉత్తరాలు వ్రాసేశాను

* * *

సహజంగా మానవులు కోరుకునే కోరికలే

నెరవేరుతూ వుంటాయి. కోరనివి జరగవని కాదు . మానవుడి మనసు దేనినైతే బలంగా కోరుతుందో ఆదే తప్పక జరుగుతుంది సామాన్యంగా. అయితే కొందరి విషయంలో త్వరితంగా జరిగితే మరికొందరి విషయంలో కాస్త ఆలస్యంగా జరగవచ్చు ఇది మానవుడి ఊహలకు అందని విషయమే మొత్తానికి

యం. ఎ. డిగ్రీ నా చేతికి అందడమూ, ఎక్కడో ఒరిస్సా స్టేటులోని కటక్‌లో స్థిరపడ్డ నా మిత్రుడు కాజాఖాన్ దగ్గర్నుండి ఓ ఉత్తరం రావడమూ యాదృచ్ఛికంగా ఒకే రోజున జరిగాయి.

కాజాఖాన్ వ్రాసిన వుత్తరం నన్ను మరీ ఆనందపరిచిందని చెప్పవచ్చు అందులో ఇలా వ్రాశాడు తను

ప్రియమైన రాజారావ్ !

చాలకాలం తరువాత నీ ఉత్తరం అంది నన్ను ఆనందపరచింది అయితే నీ ఉత్తరానికి చాల ఆలస్యంగా జవాబు వ్రాస్తున్నాను అందుకు తగిన కారణం లేకపోలేదు

నీ ఉత్తరంలో నీవు 'ఎక్కడైనా మంచి ఉద్యోగం దొరికేలా వుంటే చూడు, మంచి జీతం లభించేలా వుంటే ఈ జాబ్ రిజైన్ చేసేసి వచ్చేస్తాను' అని వ్రాశావు

నీ ఉత్తరం అందినప్పట్నుంచీ నేను ఎంక్వయిరీ చేస్తూనే వున్నాను ఒరిస్సా ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న ప్రాంతము ఇప్పుడిప్పుడే ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్లూ, ప్రయివేటు ఫర్మ్‌లూ, గవర్నమెంటు ఫర్మ్‌లూ బాగా ఎక్కువవుతున్నాయి

ఒరిస్సా ప్రస్తుత క్యాపిటల్ సిటీ అయిన భువనేశ్వర్‌లో క్రొత్తగా ప్రారంభింపబడిన ఒక భారీ ఆగ్రో సీడ్స్ కంపెనీకి ఒక ప్రాజెక్టు మేనేజరు కావాలి ఆ కంపెనీ యజమానులు నిజాయితీ పరుడైన మంచి వ్యక్తి కోసం అన్వేషిస్తున్నారు.

అదృష్టవశాత్తు ఆ కంపెనీ యజమానులలో ఇద్దరు నాకు బాగా పరిచయస్థులవడంవలన నిన్ను గూర్చి వారికి చెప్పాను నీ ఉత్తరం అందగానే నీకు డెఫనెట్‌గా ఈ ఉద్యోగం దొరుకుతుంది. ప్రారంభంలో ఏడు వందల రూపాయలు ఇస్తారు జీతం స్కూటరూ, రెసిడెన్సీ కూడా ఇవ్వవచ్చు ఒక సంవత్సరంపాటు వారికి సంతృప్తి కలిగేలా నీ డ్యూటీస్ నీవు నిర్వర్తించగలిగితే తరువాత నీ జీతం చాలా పెరుగుతుంది

ఈ ఉత్తరం అందగానే పెట్టేబేడా సర్దుకుని నేరుగా కటక్‌కు వచ్చెయ్యి ఎందుకైనా మంచిది నీ ఉద్యోగాన్ని రిజైన్ చేయకు రెండు నెలలు శెలవు పెట్టేసి వచ్చెయ్యి ఇక్కడి ఉద్యోగం నీకు నచ్చకపోతే వెనక్కి వెళ్ళిపోదువుగాని

నీ కొరకు ఎదురుచూస్తాను

ప్రియమిత్రుడు,

కాజా

ఉత్తరం అందగానే కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో భువనేశ్వర్‌కు ఓ బెర్తు రిజర్వు చేయించుకున్నాను ఉద్యోగానికి నెల రోజులు శెలవుపెట్టి, నిర్వర్తించవలసిన సామాన్య బాధ్యతలన్నీ నిర్వర్తించి అందరి వద్దా శెలవు తీసుకుని ట్రెయిన్ ఎక్కేశాను

మరునాడు ఉదయం భువనేశ్వర్ రైల్వే స్టేషన్‌లో రైలుదిగి బస్టాండు చేరుకుని కటక్‌వెళ్ళే బస్ ఎక్కాను. నలభై నిముషాలు ప్రయాణం చేసి కటక్ చేరుకుంది బస్.

కటక్‌లోని రిక్షావాళ్ళలో చాలమంది తెలుగు తెలిసినవారే అవడం వలన బెంగాలీ సాహీలో వున్న కాజాఖాన్ ఇంటికి చేరుకోవడం పెద్ద కష్టంకాలేదు నాకు

కాజా నన్ను ఆనందంగా రిసీవ్ చేసుకున్నాడు

* * *

విజయవాడలో నేను ఉద్యోగంలో చేరిన క్రొత్తలో పరిచయం అయిన వ్యక్తి కాజా అతనూ నేనూ కలిసి నివసించే వాళ్ళము గాంధీనగర్‌లోని ఓ ఇంట్లోని మేడమీది గదిలో అతను ఓ డ్రైవ్ డ్రైవింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఇన్‌స్ట్రక్టర్‌గా వుండేవాడు అప్పట్లో

అతను పరిచయం అయి, అతని గదిలో నేను భాగస్వామి అయిన తరువాత కొద్ది రోజులలోనే మేము చాలమంచి స్నేహితులం అయిపోయాము అయితే చాల కొద్ది నెలలోనే అతను ఒరిస్సాలో వున్న తన స్నేహితుల సహాయంతో కటక్‌లోని ఓ సెంట్రల్ గవర్నమెంటు ఆఫీసులో స్టెనోపోస్టు సంపాదించుకోవడంతో విడిపోవాల్సి వచ్చింది మేము

ఆ తరువాత ఇదే కలవడం

రెండ్రోజులు కటక్‌లోనే గడిపాను కాజాతో పాటు తన స్నేహితులందర్నీ పరిచయంచేసి, మహానది ఆనకట్టా, మహానది వరదనీళ్ళు కటక్‌ను దెబ్బదీయకుండా రాజా క్రిష్ణచంద్ గజపతికాలంలో కటక్‌జోడీకి కట్టబడ్డ గోడయూ, ప్రసిద్ధి చెందిన ఆలయాలూ మొదలైనవి చూపించాడు కాజా

మూడవ రోజు ఉదయాన్నే భువనేశ్వర్‌కు వెళ్ళాము ఇద్దరం కలసి

హిందుస్థాన్ సీడ్స్ అండ్ ఆగ్రో ప్రొడక్ట్స్ కంపెనీలో నన్ను దాదాపు గంటసేపు ఇంటర్వ్యూ చేశారు ఆ కంపెనీ డైరెక్టర్లు

కాజా తన ఉత్తరంలో వ్రాసి వుండినట్లుగానే ఏడువందల రూపాయల జీతంతో ఆ కంపెనీ ప్రాజెక్టు మేనేజరు ఉద్యోగం లభించింది నాకు యూనిట్ త్రీ ప్రాంతంలోని ఓ కాలనీలో అందంగా అధునాతనంగా వున్న ఓ చిన్న ఇల్లు కూడా కంపెనీ వాళ్ళే ఇచ్చారు నాకు



నాకా ఉద్యోగం లభ్యం కావడం కోసం కాజా శ్రమపడ్డాడో, ఎంత నమ్మకాన్ని నామీద కలిగించాడో నాకు నెమ్మదిగా తెలియవచ్చింది స్నేహం అనేది చాలా గొప్పది అనుకున్నాను.

రెండ్రోజులు నాతోనే వుండి భువనేశ్వర్‌లోని తన పరిచయస్థులనూ, మిత్రులనూ అందరినీ నాకు పరిచయం చేసి, లింగరాజ టెంపుల్, హోటల్ ప్రాచీకి ఎదురుగా వున్న రామాలయమూ, కోణార్క సూర్యదేవాలయమూ, పూరీ జగన్నాథస్వామి దేవాలయమూ మొదలైనవాటి నన్నిటినీ చూపించిన తరువాత కటక్‌కు వెళ్ళాడు కాజా.

అలాగా ఒరిస్సా భోజనాన్కి అలవాటుపడిపోయాను. ఆంధ్రా భోజనం కావాలనుకుంటే చాల దూరంవెళ్ళాల్సివచ్చేది అయితే త్వరలోనే నాకుతెలుగు భోజనం కూడా రుచికరంగా వండగలిగిన వంటవాడు దొరకడంతో వాణ్ణి నియమించుకున్నాను వంటవాడిగా.

ఉద్యోగం కూడా నా భావాలకు బాగా సరిపోయినదే అని తెలుసుకున్నాను చాల కొద్దిరోజులలోనే మనస్సంతా ఉద్యోగ నిర్వహణమీదే కేంద్రీకరించాను సంతృప్తిగా

* * *

సంవత్సరం రోజులు గడిచిపోయాయి గబగబా! ఒరిస్సాలో స్థిరత్వం సంపాదించుకునేశాను నేను

కంపెనీలో సీనియర్ ఆఫీసర్‌గా పేరుపొందాను యాజమాన్యంలో మంచి పలుకుబడీ, నమ్మకమూ సంపాదించుకోవడమేగాక వర్కర్సులో కూడా మంచి అభిమానాన్ని సంపాదించుకోగలిగాను

వందరూపాయలు పెరిగింది నా జీతం నేను వాడుకోవడం కోసం బజాజ్ చేతక్ స్కూటరు ఇవ్వబడింది

"ఒక సంవత్సరం గడవగానే వంద పెంచారా? అయితే ఇంకో సంవత్సరం గడిస్తే నీకు వెయ్యి రూపాయలు జీతం ఫిక్స్ చేస్తారు!" అన్నాడు కాజా

కాజా నన్ను తీసుకువెళ్ళి ఆంధ్రా కల్చరల్ అసోసియేషన్‌లో నన్నో ఆర్టిస్టుగా పరిచయం చేశాడు ఓనాడు కొద్దిరోజులలోనే నేను ఆంధ్రా అసోసియేషన్‌లో ఓ ముఖ్యమైన వ్యక్తిగా అయిపోయాను

ఒరియా మాట్లాడడం బాగా వచ్చేసింది ఒరియా వాళ్ళలో కూడా మంచి పరిచయస్థులూ,

# అడ్డదారులు

స్నేహితులూ ఏర్పడ్డారు నాకు.

ప్రతి ఆదివారమూ నేను కటక్ వెళ్ళడమో, కాజా భువనేశ్వర్ రావడమో పరిపాటి అయిపోయింది ఇద్దరూ కలిసి ఆనందంగా, కులాసాగా గడిపేసేయడం అలవాటయిపోయింది తక్కిన ఆరు రోజులలో ఒకటి రెండుసార్లు ఫోనుమీద సంభాషణ సాగించడమూ పరిపాటి అయిపోయింది

మంచి ఉద్యోగం, స్నేహం విలువ బాగా తెలిసిన మిత్రుడి సాహచర్యం, పదిమందిలో గుర్తింపు, గౌరవం, హోదా ఇంతకన్నా ఏం కావాలి నాకు? మంచి మనశ్శాంతిని పొందాను నేను ఒరిస్సాలో

నన్ను సరిగ్గా ట్రీట్ చేయకుండా అవమానించి, బాధించిన మిత్ర బృందానికీ, లలితకూ పరోక్షంగా లక్షలకొలదీ కృతజ్ఞతలు తెలుపుకున్నాను మనసులోనే రాధ పెళ్ళిలో వారు అలా ప్రవర్తించడం, డేవిడ్ నాకు మంచి సలహా ఇవ్వడం నాలో చలనాన్ని కలిగించడం వల్ల ప్రయత్నంచేసి, కాజా సహాయంతో అదృష్టవశాత్తు లభించిన ఈ ఉద్యోగం సంపాదించుకోగలిగాను ఆ ఇన్సిడెంట్సు జరగకుండా వుండి వుంటే బావిలో కప్పలా బెజవాడలో ఆ టెంపరరీ ఉద్యోగం వెలగబెడ్తూ అక్కడే వుండేవాణ్ణి బహుశా!

* * *

ఓ రోజు ఉదయం పదకొండు గంటల ప్రాంతంలో కంపెనీలో నా ఆఫీసు గదిలో కూర్చుని బిజినెస్ లెటర్స్ డిక్టేట్ చేస్తున్నాను. స్టెనో ప్రవంతి షార్టుహ్యాండులో వ్రాసుకుంటోంది షార్ట్ హ్యాండ్ నోట్‌బుక్‌లో

ఆఫీసు అటెండరు ఏదో ప్యాకెట్ తెచ్చి నా టేబిలుమీద ఉంచి వెళ్ళిపోయాడు.

లెటర్స్ డిక్టేట్ చేయడం అయిపోయాక ఆ ప్యాకెట్‌ను అందుకుని ఓపెన్ చేశాను

నా పర్సనల్ యూజ్ కోసం కంపెనీవాళ్ళు అచ్చు వేయించిన ఖరీదైన న్యూయియర్సుడే గ్రీటింగ్ కార్డులు వంద వున్నాయి అందులో నోటబుల్ కొటేషన్సుతో కూడిన విషస్ క్రింద ఎ యస్ రాజారావు యం ఎ, ప్రాజెక్టు మేనేజరు, హిందూస్థాన్ సీడ్స్ అండ్ ఆగ్రో ప్రొడక్ట్స్, భువనేశ్వర్, ఒరిస్సా అని అందంగా ప్రింటు చేయబడి వున్న ఆ గ్రీటింగ్ కార్డ్సును చూడగానే నాకు చాల ఆనందం కలిగింది

జనవరి ఫస్ట్ తారీఖు ఇంకా ఎంతో దూరంలో లేదు

నా స్నేహితులకూ, పరిచయస్థులకూ అందరికీ పేరు పేరునా పోస్ట్ చేశాను ఆ కార్డులను రాధ పెళ్ళిలో నన్ను చిన్నచూపు చూసిన మిత్రులకు కూడా పోస్ట్ చేశాను మరచిపోకుండా

* * *

నేను పోస్టు గ్రాడ్యుయేటుని అయ్యాననీ, భువనేశ్వర్‌లోని ఓ పెద్ద కంపెనీలో ప్రాజెక్టు మేనేజరుగా పని చేస్తున్నాననీ నేను పంపిన గ్రీటింగ్ కార్డుల ద్వారా మాత్రమే తెలిసింది నా స్నేహితులందరికీ ఒక్క డేవిడ్‌కు తప్ప డేవిడ్‌కు మారిన నా పరిస్థితులను గూర్చి నేను విపులంగా ఎప్పటికప్పుడు వ్రాస్తూనే వున్నాను అయితే వాడు నా విషయాలు ఎవరికీ చెప్పకుండా రహస్యంగా ఉంచాడని నాకు తెలియదు నిజంగా ఈ రచయితలు చాల చిత్రమైనవాళ్ళు వాళ్ళు నిత్యజీవితాలలో కూడా ఎంతో ఉదాత్తంగానే జీవిస్తుంటారు చాలావరకు అయితే ఎన్నో విషయాలు అతిగోప్యంగా ఉంచుతారు కారణాలు వాళ్ళకి తెలియాల్సిందే


అభినందనలతో కూడిన ఉత్తరాల వర్షం కురిసింది నామీద, న్యూయియర్ గ్రీటింగ్స్‌తోపాటు లలిత కూడా చాల కాలం తరువాత ఓ పెద్ద ఉత్తరం వ్రాసింది


ఉత్తరాల పరంపరను చూస్తే కొద్ది కాగితాలే మిగిలివున్న నా లెటర్‌హెడ్ చాలదనిపించింది జవాబులు వ్రాయడాన్కి అందువల్ల ఓ ప్రెస్‌లో అర్జంటుగా ఖరీదైన లెటర్‌హెడ్సు అచ్చు వేయించాను లేత గులాబిరంగు కాగితాలమీద నా హోదాతో కూడిన కంపెనీ అడ్రసుతోపాటు రెసిడెన్సీ అడ్రసు కూడా కలిపి అచ్చు వేయబడ్డ లెటర్‌హెడ్సు నాకు మంచి ఉత్సాహాన్ని కలిగించాయి

అందరికీ జవాబులు వ్రాశాను ఓపికగా

నామీద మిత్రులకూ, ముఖ్యంగా లలితకూ ~ ఫ్రి ఏర్పడ్డ క్యూరియాసిటీని గూర్చి డేవిడ్‌కు ~ఫులంగా వ్రాశాను చివరన ఓ ఉత్తరంలో.

* * *





# ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

## బి రు దా లు

బిరుదాలు మానవుల విశిష్టతకు గుర్తింపులు

ఇవి అనేకరకాలుగాఉన్నవి విశ్వవిద్యాలయాలు పరీక్షలు పెట్టి, వాటిలో నెగ్గినవారికి ఇచ్చే బిరుదాలు కొన్ని అవి ఉద్యోగాలకూ, ఉపాధులకూ సంబంధించినవి ఆయా వ్యక్తులు వివిధరంగాల్లో చేసిన కృషిని ప్రశంసిస్తూ విశ్వవిద్యాలయాలు ఇచ్చేగౌరవ బిరుదాలుకొన్ని కొన్నిటిని ప్రభుత్వం ఇవ్వడంకూడా కలదు ఇవి కాకుండా వేర్వేరు సంఘాలు సభలు జరిపి, వ్యక్తులను కొనియాడుతూ ఇచ్చే బిరుదులు కొన్ని ఉన్నవి ఇవీ యోగ్యతను తెలిపేవే కాని విశ్వవిద్యాలయము, ప్రభుత్వం ఇచ్చే బిరుదులకున్నంత విలువ వీటికి ఉండదు

ఈ బిరుదులన్నీ ప్రయత్నపూర్వకంగా లభించేవే ప్రయత్నంలేకుండా వచ్చేవి కావు కొన్నిటికి బిరుదధారులు స్వయంగా ప్రయత్నించాలి. కొన్నింటికి వారి పక్షాన ఇతరుల ప్రయత్నం ఉంటుంది ఆ ప్రయత్నం వ్యక్తుల ప్రోత్సాహం వల్ల జరగవచ్చు వారి ప్రోత్సాహం లేకుండానూ జరగవచ్చు

ఇవి కాకుండా వేం౯కరకం బిరుదలు కూడా ఉన్నాయి వాటికి ఎవ్వరి ప్రయత్నం ఉండదు. ప్రభుత్వంగాని, సంస్థలుగాని ఇచ్చేబిరుదులకంటే వాటికి ఉన్నవిలువ ఎక్కువ అవి ప్రజలు ఇచ్చే బిరుదులు అక్కరలేదని ఆయా వ్యక్తులు అంటున్నా, ఇష్టపడకపోయినా వారిమీద ప్రజలు బలవంతంగా రుద్దిన బిరుదులు! గాంధీగారిక్కల మహాత్మా బిరుదు ఇట్టిదే! దేశనాయకులు లాలాలజపతిరాయి పంజాబు కేసరి, ప్రకాశంగారి ఆంధ్రకేసరి, సి ఆర్ దాసు దేశబంధు, నాగేశ్వరరావుగారి 'దేశోద్ధారక' బిరుదులు కూడా ఇలాంటివే! ఇట్టివి మరికొన్నికూడా ఉన్నవి

ప్రస్తుత కాలంలో వెనుకబడినజాతుల అభివృద్ధికోసం అనేకపధకాలు ఏర్పడుతున్నాయి. ఆ పధకాలలో బిరుదప్రదానం కూడా ఒకటిగా ఊహించడానికి అవకాశం ఉన్నది ప్రభుత్వరంగంలోనూ, ప్రభుత్వం అజమాయిషీలో ఉన్న సంస్థలలోనూ ఈ బిరుదప్రధానం యోగ్యత ననుసరించి కాకుండా ఇతర కారణాలమూలంగా జరుగుతున్నాయి ఇలా బిరుదలు సంపాదించినవారికి ఆత్మతృప్తి కలుగవచ్చు కాని యిది ఆరోగ్యకరమైన పద్ధతికాదు బిరుదులను ఆపేక్షించకుండా చేసిన సేవయే ఉత్తమమయినది నిస్వార్థంగా వివిధ రంగాలలో కృషిచేసేవారు ఎన్నడూ బిరుదాలను ఆశించరు అట్టి ఆశవున్నవారు ఏ పనినీ సక్రమంగా చెయ్యలేరు అందువల్ల బిరుదాలకు ఆశపడకుండా తమ అభిమాన రంగాలలో కృషిచేయవలసి వున్నది బిరుదాలు సంపాదించినవారు, తమకు అవి లభించినవని తృప్తిపడకుండా, ఆయా బిరుదాలకు తమ అర్హతను నిరూపించుకొనుటకు ప్రయత్నించడం అవసరం ★

చిన్నప్పట్నుంఢి నాకు చిత్రలేఖనం అంటే చాల అభిమానం ఉండేది హైస్కూలు రోజులలోనే ఏవో బొమ్మలు గీస్తూండేవాడిని ఆయితే నేను బి ఎ ముగించిన తరువాత గానీ మంచి ప్రావీణ్యం సంపాదించలేకపోయాను అందులో

ప్రావీణ్యత సంపాదించిన తరువాత కూడా ఆర్టిస్టుగా పేరు తెచ్చుకోవాలనే ఉబలాటం నాలో ఉండేదికాదు

బెజవాడలో ఉద్యోగంలో చేరాక నన్ను బాగా ప్రోత్సహించి నన్నో మంచి ఆర్టిస్టుగా తయారు చేసినవాడు కాజాఖాన్ అయితే నేను ఆర్టిస్టుగా స్థిరత్వం సంపాదించుకోక మునుపే అతను ఒరిస్సా వెళ్లిపోవడంలో నాలోని ఆర్టికల్‌మైండ్ నిద్రపోయి మూలపడిపోయింది

ఇక్కడికి వచ్చి స్థిరపడ్డాక ప్రతి ఆదివారం కాజాను కలుసుకున్నప్పుడు తనుఇచ్చే ప్రోత్సాహమూ, ఆంధ్రా కల్చరల్ అసోసియేషన్ వాళ్ళు నాపై చూపించే అభిమానమూ నాకు మంచి ఉత్సాహాన్ని తెప్పించి ప్రతిరోజూ రెండుమూడు గంటలపాటైనా కుంచె పట్టుకుంటే తప్ప సంతృప్తి కలగని అలవాటును కలిగించాయి

కాజావాళ్ల ఇంట్లో, ఆంధ్రా కల్చరల్ అసోసియేషన్ ఆఫీసులో, ఇంకా కొద్దిమంది మిత్రుల ఇళ్ళలో గోడలమీద అద్భుతమైన పెయింటింగ్స్ నిలబెట్టాను వరుసగా

ఆర్టిస్టుగా కూడా నా స్థాయి పెరిగింది మంచి చిత్రకారుడుగా భువనేశ్వర్, కటక్‌లలో పేరు పొందాను. భువనేశ్వర్‌నుండి వెలువడే ఓ ఒరియా పత్రికలోకూడా నా చిత్రాలు వరుసగా ప్రచురింపబడడంలో నేను ఒరిస్సా చిత్రకారులలో ఒకడయ్యానని చెప్పవచ్చు

* * *

ఒకరోజు సాయంకాలము ఎ జి ఆఫీసులో సెక్షన్ ఆఫీసర్‌గా పనిచేసే ఓ మిత్రుడి ఇంటికి బయల్దేరబోతున్నాను అంతలో హడావుడిగా వచ్చాడు కాజా ఇంట్లోకి

"భోలానాథ్! అర్జంటుగా టీ, బిస్కట్లు పట్టుకురా కాజాగారు వచ్చారు" అని కేకవేశాను వంటగదిలోకి

భోలానాథ్ మహారాణా మా వంటవాడి శుభనామం

"రూర్కెలా నుండి మా ఫ్రెండ్ తారానాథ్ పంపాడు ఇది అతనికి నిన్నుగూర్చి ఆమధ్య కలసినప్పుడు చెప్పానులే!" అంటూ సోఫాలో కూర్చుని నాకు ఓ కాగితం అందించాడు కాజా

అనుకోకుండా కాజా వచ్చి కలసిన సంతోషంలో ఉత్సాహంగా మడతలు విప్పాను ఆ కాగితాన్ని

హైదరాబాదులో జరగబోతున్న ఓ ఆర్టు ఎగ్జిబిషన్‌కు సంబంధించిన కాంపిటీషన్ తాలూకు అడ్వర్‌టైజుమెంటు కాగితం అది బహుశా ఏదో తెలుగు దినపత్రికలోంచి కత్తిరింపబడి వుండాలి

"ఈ ఎగ్జిబిషన్‌కు నీవు ఓ మంచి చిత్రం గీసి పంపాలి!" అన్నాడు కాజా భోలానాథ్ అందించిన బిస్కట్లప్లేటు అందుకుంటూ

"ఎగ్జిబిషన్‌కు పంపడాన్కి తగిన స్తోమతగలిగిన కళాత్మక చిత్రాన్ని నేనెక్కడ గీయగలను కాజా? అందులోనూ ఇది కాంపిటీషన్ వున్న ఎగ్జిబిషను దానికి పంపాల్సిన ప్రతి చిత్రమూ పోటీకి సంపూర్ణ అర్హత కలిగినది అయివుండాలి కదా?" అన్నాను నిరుత్సాహంగా

"నీవు తప్పక గీయగలవు రాజా! ప్రయత్నమే చేయకుండా ఉంటే నీవు ఆర్టిస్ట్‌గా వెలుగులోకి రాలేవు ఏదైనా మంచి చిత్రం గీయి మనకు బహుమానం రాకపోయినా నష్టంలేదు ఆర్టిస్టుగా నీకు మంచి పేరు వస్తేచాలు" అన్నాడు కాజా సావధానంగా.

"ఎలా కాజా? వ్యవధికూడా ఎక్కువలేదే? అయినా నీ మీది గౌరవభావంతో, ప్రేమతో ఓ మంచి చిత్రం తయారుచేయడాన్కి ప్రయత్నం చేస్తాను అది సకాలంలో తయారయి, నీవు ఓకే అంటే, పంపించడాన్కి ప్రయత్నం చేస్తాము" అన్నాను

"వెరీగుడ్ యార్! విష్‌యూ బెస్ట్ ఆఫ్ లక్!" అన్నాడు కాజా

ఈ విషయం తెలిసాక అసోసియేషన్ వాళ్ళూ, మిత్రులూ, పరిచయస్థులూ అందరూ ప్రోత్సహించారు.

నాలో ఉత్సాహం పుట్టింది అయితే పోటీకి పంపే చిత్రం గీయడాన్కి ఉత్సాహమూ, ఆవేశమూ మాత్రం చాలవు చక్కటి ఆలోచనలు కూడా కావాలి

మంచి చిత్రం యొక్క స్కెచ్‌కోసం ఆలోచన ప్రారంభించాను

[ఇంకా వుంది]

# అడ్డదారులు

ధారావాహిక

టి.ఎస్.ఎ. కృష్ణమూర్తి

*(గత సంచిక తరువాయి)*

ఎంతో ఆలోచించి, వివిధ కోణాలలోంచి నేను చూసి వుండిన వాస్తవ ప్రపంచాన్ని మననం చేసుకుంటూ నాలుగైదు స్కెచ్‌లు తయారుచేశాను ఎగ్జిబిషన్ కోసం

అందమైన ఇంటి ముందు ఆనంద, ఉత్సాహాలతో ఆడుకుంటున్న అప్పుడే విచ్చిన పూవుల లాంటి పిల్లలూ, అదే ఇంటి అరుగుమీద వయసు ఉడిగిపోయి కడదోయబడ్డ పండుటాకులాంటి ఓ ముసలి వ్యక్తినీ ఓ స్కెచ్‌లో గీశాను

మానవుడి చేతులలో డబ్బుకోసం నలిగిపోతున్న స్త్రీ తాలూకు చిత్రానికి ఇంకో స్కెచ్

తినుబండారాల దుకాణంకేసి ఆకలి కళ్ళతో ఆశగా చూసే ఎండిపోయిన పువ్వులాంటి కుర్రవాడి చిత్రానికి ఇంకో స్కెచ్

ఇలాంటి స్కెచ్‌లు ఒకదాని తరువాత ఒక్కటి ఎన్ని గీసినా ఒక్కదానికీ పెయింటింగ్ మొదలు పెట్టడానికి నాకు మనస్కరించలేదు ప్రతీదీ 'ఇది పోటీకి పంపడానికి అర్హమైనదా ?'అనే అనుమానంలో నన్ను పడవేసినదే నిజానికి ఏదో ఒక లోపం అందులో లేకపోతే ఆ అనుమానం రాకూడదు చిత్రకారుడికి

'ప్చ్, కాజాను కలుసుకోగానే చెప్పేయాలి నాలో అంత స్టాండర్డు లేదని !' అనుకునేశాను చివరికి ఆనాడు పోటీకి చిత్రాన్ని పంపవలసిన ఆఖరి తేదీ అట్టే దూరంలో లేదు కూడా

* * *

అయితే అదేరోజు సాయంకాలం ఓ సంఘటన జరిగింది

సన్నగానూ భారీగానూ కాకుండా మధ్యరకంగా పడుతోన్న వర్షాన్ని చూస్తూ వరండాలో కూర్చుని వున్నాను అలాంటి వర్షం పడే సాయంకాలాలంటే నాకు చాల ఇష్టం

గొడుగైనా లేకుండా వర్షంలో తడుస్తూనే బ్రాజాపాండా అనే ఓ ఒరియా మిత్రుడు వచ్చాడు నా ఇంటికి ఆ సమయంలో ఆయన రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా ఉద్యోగి

గత స్మృతులను నెమరువేసుకుంటూ, మనసులో తారట్లాడుతున్న విషాద రేఖలవల్ల పరధ్యానంగా కూర్చుని వుండిన నేను గబగబా లేచి ఆయన్ని ఇంట్లోకి తీసుకువెళ్ళి తల తుడచుకోవడానికి ఓ టవలు ఇచ్చి "ఏమిటి వర్షంలో తడుస్తూనే వచ్చేశారు రెయిన్‌కోటయినా, గొడుగైనా వేసుకోకుండా !" అన్నాను భోలానాథ్ మహారాణా ఫ్లాస్కులో పోసి ఉంచి వెళ్ళిన వేడి టీని రెండు కప్పులలో పోస్తూ

బ్రాజాపాండా తలతుడుచుకునే ప్రయత్నమైనా చేయకుండా నిరుత్సాహంగా తల విదిలించి అన్నాడు ఒరియాలో ఆయన మాటల సారాంశం ఇది "ఏమి జీవితాలో రాజా, మానవ జీవితాలు ?! మరీ క్షణికములైన ఈ జీవితాలకు ఇన్ని జాగ్రత్తలు ఎందుకో ?"

ఆయన అంత నీరసంగా, నిరుత్సాహంగా ఎప్పుడూ కన్పించలేదు నాకు అందువలన ఆశ్చర్యపోతూ "ఎనీథింగ్ హాపెండ్ ?" అని ప్రశ్నించాను





ఆగ్రాలో కామేష్ ఇంద్రజాలమా ?

ఆయన ఒరియాలో వేదాంత ధోరణిలో బాధగా చెప్పుకుపోయాడు.

"ఏమిటి రాజా ఈ ప్రపంచం ? ప్రపంచంలో పరస్పర వైషమ్యాలూ, ద్వేషాలూ, పగలూ తప్ప మరోటి కన్పించడం లేదు. ఎక్కడ చూసినా కుళ్ళు, కుతంత్రాలు. చిన్న చిన్న విషయాలకు సైతం పోట్లాటలూ, యుద్ధాలూ, హత్యలూ సహజం అయిపోతున్నాయి. అసలు మనుషుల మధ్య ప్రేమానురాగాలూ, స్నేహభావాలూ నశించి పోతున్నాయి, రోజు రోజుకీ! స్వల్ప విషయాలకు సైతం మనుషులు ఒకర్ని ఒకరు కుళ్ళబొడచుకునే స్థితికి దిగజారిపోతున్నారు. మానవ వ్యవస్థే దిగజారిపోతోంది. నైతిక విలువలు నశించి పోతున్నాయి."

"ఏమిటి జరిగింది ? ఎందుకింత డిస్పరేట్ అయిపోతున్నారు ?" అని చాల క్యూరియస్‌గా అడిగాను. ఆయన చెప్పిన విషయాలు విన్నాక నా మనసు కూడా కల్లోలానికి, సంఘర్షణకూ గురయింది.

బ్రాజాపాండా ఉన్న వీధిలోనే ఓ చివర్నవున్న ఇరుగు పొరుగు వాళ్ళయిన రెండు కుటుంబాల మధ్య ఏవో కలతలు వచ్చాయట. చాల చిన్న కలతలు ... అసలు పట్టించుకోవాల్సిన అవసరం లేనివి. అవి మొదట ఆడవాళ్ళ మధ్య ప్రారంభం అయి చిలికి చిలికి గాలివానలా తయారయి మగవాళ్ళ వరకూ వెళ్ళాయట. ఆ రోజు మధ్యాహ్నం అందరూ భోజనాలు ముగించి లేచే సమయాన ఒక ఇంటిలోని యువకుడు కాలేజీలోని తన మిత్రులను కొంతమంధిని తీసుకువచ్చి అందరితో కలిసి ఎదురింటిలోని ఓ యువకుడ్ని చావబాదాడట. చిత్తు చిత్తుగా చావుదెబ్బలు తింటున్న ఆ యువకుడి అన్నయ్య ఆ సమయానికి ఇంటికి వచ్చి పదిమంది మధ్య నలిగిపోతున్న తన తమ్ముడ్నిచూసి ఉద్రేకంతో ఇంటిలోకి వెళ్ళి ఓ కొడవలి తీసుకువచ్చి ఇద్దరి

## అడ్డదారులు

తలలు పూర్తిగా తెగిపోయేలా, మరొకడి తల సగం తెగేలా నరికేశాడట.

తలలు తెగిన వాళ్ళిద్దరూ భయంకరంగా రోడ్డంతా గంతులేసి, క్రిందపడి దొర్లి ప్రాణాలు వదిలేశారట. సగం తల తెగిన వ్యక్తి హాస్పిటల్‌లో కొన ఊపిరితో వున్నాడట. నరికిన వ్యక్తి పోలీసు స్టేషనుకు వెళ్ళి సరండర్ అయిపోయాడట.

హంతకుడుగా మారిన ఆ వ్యక్తికి భార్యా, పిల్లలూ ఉండడమే కాదు. ఆ కుటుంబం మొత్తం అతనిమీదే ఆధారపడి వుందట. హతులలో ఒకడు ఓ ధనవంతునికి లేకలేక పుట్టిన సంతానం. రెండవ వాడు ముసలివాళ్ళూ, నిరుపేదలూ అయిన ఓ దంపతులకు ఆశాకిరణం. కొనవూపిరితో వున్నవాడు క్రొత్తగా పెళ్ళిచేసుకుని ఓ స్త్రీ జీవితాన్ని పంచుకున్న వ్యక్తి.

బ్రాజాపాండా ఆ భయంకర సంఘటనను గూర్చి విపులంగా చెప్పిన తరువాత కొంతసేపు పతనమైపోతున్న సమాజపు విలువలను గూర్చి

### అన్వేషణ

ఒక్కసారైనా పూలగాలి
నల్పంతా నిమరకపోతే—

ఒక్కమారైనా మనసు
వేదనలో కమలక పోతే—

ఒట్టి జీవితం ఏం చేసుకోమూ ?
అందుకే—

అడవిలోకైనా సరే పోవాలనుంది
అనుభూతుల దారుల నన్వేషిస్తూ—

- ఆదూరి సత్యవతీదేవి

బాధపడి వెళ్ళిపోయాడు వర్షంలో తడచుకుంటూనే.

బ్రాజాపాండా వెళ్ళిపోయిన తరువాత కూడా నా కళ్ళముందు అతను చెప్పిన సంఘటనలే మెదల సాగాయి. ఆలోచనలలో సతమతమైపోతూ కూర్చున్న నా మనో ఫలకంమీద ఎన్నో దృశ్యాలు కదలిపోసాగాయి.

అన్నలను చంపిన తమ్ముళ్ళు, తమ్ముళ్ళను చంపిన అన్నలు, మిత్రులను చంపినవాళ్ళు, ఒంటరిగా దొరికిన ఆడవాళ్ళను అమానుషంగా రేప్‌చేసి చంపిన దుర్మార్గులూ, నగలకోసం, డబ్బుకోసం, చివరికి పదిరూపాయల కోసం కూడా హత్యలకు పాల్పడిన వాళ్ళూ, ఆస్థికోసం పసికందుల్ని చంపినవాళ్ళూ, కామంతో కళ్ళు మూసుకుపోయి కట్టుకున్న భర్తలనూ, కన్న బిడ్డలనూ చంపుకున్నవాళ్ళూ... ఇలా ఎందరో నా మనోఫలకంమీద కదిలిపోయారు.

ఆలోచనలు లేకుండా ఆవేశాలలో, ద్వేషాలతో హత్యలు చేయడం ఎన్ని అనర్థాలకు దారితీస్తుందో, ఒక హత్య ఎన్ని జీవితాలు నాశనం అవడానికి దోహదం చేస్తుందో హత్యచేసే క్షణాలలోనూ, అంతకు ముందు ఆవేశంలోనూ హంతకుడి లేక హంతకుల బుర్రలకు ఏమాత్రమూ తట్టవు. హత్యా నంతరము హంతకునిలో తప్పక కలిగే పశ్చాత్తాపము వలన ఎవరికీ యే ప్రయోజనమూ వుండదు.

ఆ రోజు భోలానాథ్ సుహారాణా ఏదో పని వుందని చెప్పి వెళ్ళిపోయాడు సాయంకాలమే. అందువలన డైనింగ్ టేబిల్‌మీద, అతను అమర్చి వెళ్ళిన పాత్రలలోంచి నేనే వడ్డించుకుని అన్యమన స్కంగా భోజనం అయిందనిపించి లేచేశాను. ఫ్లాస్కులో మిగిలివున్న వేడి టీకప్పు త్రాగి ఓ సిగరెట్ వెలిగించుకుని నేను చిత్రాలు గీసుకునే గదిలోకి వెళ్ళాను.

పది నిముషాల తరువాత ఓ క్రొత్త చిత్రానికి స్కెచ్ గీయసాగాను. స్కెచ్ పూర్తయేసరికే రాత్రి పన్నెండు గంటలు దాటింది.

స్కెచ్‌లో మూడు భాగాలు ఏర్పడ్డాయి. చిత్రానికి ఎడంచేతి వైపు క్రింద భాగం కార్నర్‌లో ఓ చిన్న దృశ్యం... అందులో ఇద్దరు మనుషులు ఎదురెదురుగా నడచుకుంటూ వెళ్తున్నారు ఓ రాచమార్గాన. అది మొదటి దృశ్యం చిత్రంలో.

ఆ దృశ్యానికి కాస్త పైగా ఇంకో చిన్న దృశ్యం... అయితే అది మొదటి దృశ్యం కన్నా కాస్త పెద్దది. అందులో ఎదురుపడ్డ ఆ ఇద్దరు వ్యక్తులూ ఏ కారణంచేతో భయంకరంగా పోట్లాడు కుంటున్నారు కత్తులు చేతపుచ్చుకుని. ఇది రెండవ దృశ్యం చిత్రంలో.

మూడవ దృశ్యం చిత్రమంతా ఆక్రమించు కున్నది ఆ రెండు దృశ్యాలనూ కూడా కవర్ చేస్తూ చుట్టుకుని. ఆ దృశ్యంలో పోరాడిన ఇద్దరు వ్యక్తులూ రాజమార్గానికి చెరో ప్రక్కన పడిపోయి భయంకరంగా మరణించి వున్నారు. మొదటి వ్యక్తి వివాహితుడు అయివుండాలి... అతని శవం ప్రక్కన మంగళసూత్రాలు ధరించి, పెద్ద పెద్ద కళ్ళు కలిగియున్న ఓ యువతి ఒడిలో పసికందును ఉంచుకుని విలపిస్తోంది. రెండవ వ్యక్తి ప్రక్కన ఇద్దరు వృద్ధులు... అతని తల్లిదండ్రులు కాబోలు విలపిస్తున్నారు.

స్కెచ్ పూర్తవగానే నాకు చాల సంతృప్తి కలిగింది ముఖమంతా పట్టిన చెమట బిందువులను తుడుచుకుని, చేతి గడియారం చూసి నవ్వుకున్నాను

ఆ తరువాత మిగిలిన రాత్రికూడా నేను సరిగ్గా నిద్రపోలేదు ఆ స్కెచ్‌ను ఎలాంటి రంగులతో నింపాల్సిందీ, ఎక్కడ ఏ రంగు ఎలా వేసి చిత్రానికి ఎలా జీవం పోయాల్సిందీ ఆలోచిస్తూ చాల ఎక్సయిటెడ్‌గా గడిపాను ఆలోచనలతో అర్ధ నిద్రలోనే తెల్లవారింది

ఎక్సయిట్‌మెంటును అణచుకోలేక కంపెనీకి సెలవు పెట్టేసి మూడు రోజులపాటు శ్రమపడి ఆ చిత్రాన్ని పూర్తిచేశాను చిత్రం పూర్తయే వరకూ నన్నావహించిన భావోద్రేకం, ఏమాత్రమూ తగ్గలేదు, నిద్ర, ఆకలి మొదలైనవి పూర్తిగా మరచిపోయానని చెప్పవచ్చు

చిత్రం అనుకున్నదానికన్నా చాల అద్భుతంగానే తయారయింది అది చిత్రం కాదు సజీవ రూపకల్పన అని నాకే అన్పించింది రంగులు చాల చక్కగా కుదరడంవల్ల సహజత్వం ఉట్టిపడింది

చిత్రంలో చనిపోయిన ఇద్దరూ రక్తపు మడుగులలో భయంకరంగా, ఘోరంగా దయనీయమైన విధంగా పడివున్నారు ఒక శవం ప్రక్కనున్న ముసలివాళ్ళ గాజు కళ్ళలో విపరీతమైన చిత్తక్షోభ, దుఃఖం సుస్పష్టంగా కన్పింపచేయగలిగాను ఆ ముసలివాళ్ళ కళ్ళలోని భావమూ, ఎండిపోయిన వారి గాజు కళ్ళలోంచి జాలువారుతున్న కన్నీటి చుక్కలూ చిత్రకారుడనైన నా కళ్ళలోనే కన్నీరు తిరిగేలా చేశాయి చిత్రం పూర్తయిన మరుక్షణం లోనే !

మరో శవం ప్రక్కనున్న యువతి చాల అందంగా, లేతగా వుంది చిత్రంలో ఆమె ఒడిలోని పసికందూ, ఆమె మెడలో ధగధగా మెరుస్తున్న మంగళసూత్రాలూ, ఆమె కళ్ళలోని దుఃఖంతో కూడిన భయభ్రాంతులూ, విరక్తి ఎంతటి హృదయం లేని కఠినాత్ముడినైనా కరిగించేలా వున్నాయి

చిత్రానికి 'అకారణ క్రోధో వైవస్వతో రాజా!' అనే పేరు పెట్టాను సంస్కృతంలో ఆ అక్షరాలను ఛర్రైన్ రంగులతో చిత్రం క్రింద భాగంలో పెయింట్ చేసి చిత్రాన్ని పూర్తిగా ముగించాను 'అకారణమైన క్రోధమన్నది యమధర్మరాజు వంటిది' అని ఆ పేరు భావం

# అడ్డదారులు

బ్రాజాపొండా ఇంటికి వెళ్ళి అతన్ని నా స్కూటర్ మీద తీసుకు వచ్చి ఆ చిత్రాన్ని మొట్టమొదట అతనికే చూపించాను

చిత్రాన్ని చూసిన తరువాత ఐదునిముషాల పాటు ఏమీ మాట్లాడలేక పోయాడు అతను చివరికి అతని కళ్ళ నుండి రెండు అశ్రుకణాలు జాలువారాయి

''రాజాజీ ! మీరు చాల గొప్ప కళాకారులు, మీరు చాల గొప్ప కళాకారులు !!'' అన్న మాటలు వెలువడ్డాయి ఆయన నోటిగుండా ఒరియా భాషలో

ఆ క్షణాలలోనే ఆ చిత్రాన్ని పోటీకి పంపాలని స్థిరంగా నిశ్చయించుకునేశాను బ్రాజాపొండా వెళ్ళిపోయాక కాజాకు ఫోన్ చేశాను

ఒక గంటలోపే మోటరుసైకిల్ మీద వచ్చేశాడు కాజా నా చిత్రాన్ని చూడగానే ఆనందం పట్టలేక నన్ను కౌగలించుకునేశాడు

విషయం తెలియగానే మా అసోషియేషన్ సభ్యులందరూ ఆ సాయంకాలమే మా ఇంటికి వచ్చి చిత్రాన్ని చూసి నన్ను అప్రిషియేట్ చేశారు మొత్తానికి నేను అనుకున్న దానికన్నా ఎక్కువ ఆకర్షించింది ఆ చిత్రం అందరినీ

మా అసోషియేషన్ తరపున ఆ చిత్రాన్ని పోటీకి పంపే ఏర్పాట్లు జరిగాయి నేను సెలవు పెట్టగల పరిస్థితులు లేకపోవడం వల్ల చిత్రాన్ని తీసుకుని ఇద్దరు అసోషియేషన్ సభ్యులు స్వయంగా హైదరాబాదుకు బయల్దేరి వెళ్ళారు కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో

కంపెనీలో కొన్ని అత్యవసరమైన పనులు వుండిపోవడం వల్ల నేను చిత్ర ప్రదర్శనకు కూడా వెళ్ళలేకపోయాను

* * *

చిత్రాన్ని గూర్చి పదేపదే చెప్పి పాఠకుల్ని విసిగించడం భావ్యంకాదని తెలుసు అందుకే రెండే వాక్యాలు వ్రాస్తాను

ప్రదర్శనలో ద్వితీయ బహుమతి పొందింది నా చిత్రం 'అకారణ క్రోధో వైవస్వతో రాజా !'

చిత్రకారుడుగా మంచి పేరు వచ్చింది నాకు నా ఫోటో, నా వివరాలూ అనేక పత్రికలలో ప్రచురింప బడ్డాయి

నిజానికి నా ఈ విజయం వెనుకనున్న నా మిత్రుల ప్రోత్సాహాన్ని నేను మరచిపోలేను ఎట్టి పరిస్థితులలోనూ అలాగే బ్రాజాపొండా ఆవేదనను కూడా!

* * *

మై డియర్ రాజా !

రాధ పెళ్ళి గుర్తు వుందా ?

ఎంతో బాధతో నిరుత్సాహంతో విజయవాడకు వెళ్ళిపోతూ ఆనాడు ''మంచి పొజిషన్‌లో వుంటే తప్ప వీరి మధ్యకు రాను !'' అన్నావు గుర్తుందా?

ఇప్పుడు నీవు మంచి పొజిషన్‌లో ఉన్నావు ! నీవు వీరి మధ్యకు రావాల్సిన అవసరమూ అవకాశమూ వస్తోంది

వచ్చేనెల ఆరవ తేదీన దినేష్‌గాడి పెళ్ళి జరగబోతోంది త్వరలో నీకు ఆహ్వానం అంది తీరుతుందనుకుంటాను తప్పక రా ! నిన్ను చూడాలని నాకు చాల కోరికగా ఉంది

నీవు ఎప్పుడు వచ్చేదీ తెలిపితే కాచుకుంటాను

ఇక్కడ మనవాళ్ళందరూ క్షేమం మా అమ్మగారు నీకు తన ఆశీర్వాదములు తెలుపుతున్నారు

నీ


డేవిడ్


ఈ ఉత్తరం అందిన తరువాత నేను చాల తీవ్రంగా ఆలోచించాల్సివచ్చింది గతాన్ని గూర్చి, భవిష్యత్‌ను గూర్చి

లలితను నేను మరచిపోయాననీ, తనను ప్రేమించడం లేదనీ అనుకోలేను నేను అలా అనుకోవడం ఆత్మవంచన అవుతుంది కూడా ! 'ఫస్ట్ ఇంప్రెషన్ ఈజ్ ది బెస్ట్ ఇంప్రెషన్' అన్నాడు ఒక ఆంగ్ల రచయిత 'ఫస్ట్ లవ్ ఈజ్ ది బెస్ట్ లవ్ !' అన్నారు మరెవరో ఈ రెండూ నా జీవితానికి బాగా అన్వయిస్తాయని చెప్పగలను

అందుకే అంత అవమానం పొంది వచ్చాక కూడా లలితను నా హృదయంలోంచి తొలగించుకోలేక పోయాను ఒరిస్సాలో నన్ను ప్రేమించడానికి సిద్ధపడి, అందమైన సంస్కారవంతులైన, బాగా చదువుకున్న వాళ్ళెందరో ముందుకు వచ్చారు కానీ నేను వారిలో ఎవర్నీ లలితను చూసిన భావనతో చూడలేకపోయాను ఎటువంటి పరిస్థితులలోనూ

అయితే లలితమీద కోపం లేకపోలేదు నాలో అందుకే తను జ్ఞాపకం వచ్చినప్పుడెల్లా ఆమెను



మరచిపోయి, ఆమె ఆలోచనలు నా మనసులోంచి తొలగించే ప్రయత్నాలు చేస్తూ వచ్చాను మరీ తనను గూర్చిన ఆలోచనలు అధికం అయినప్పుడు విస్కీ తప్పతాగి ఒళ్లు తెలియకుండా నిద్రపోయిన రాత్రులు ఎన్నో లెక్కలేనన్ని

'ఐ లవ్ హర్ బట్ ఐ కెనాట్ లివ్ విత్ హర్' అని ఎన్నో సార్లు వ్రాసుకున్నాను నా డైరీలో ఎందుకంటే ఆమెకు గావాల్సింది నేను కాదు నేను సంపాదించుకోగల హోదా, డబ్బు, దర్పం ఇవి అందుకే ఆమెను ఎంతగా ప్రేమించినా ద్వేషించ కుండానూ ఉండలేక పోతున్నాను అయితే ఆమెను ప్రేమించకుండా ఉండలేనన్నది అక్షరాలా నిజం

దినేష్‌గాడి పెళ్ళికి, వారందరి మధ్యకూ ముఖ్యంగా లలిత సాన్నిధ్యంలోనికి వెళ్ళడమా? మానడమా? 'అవుటాఫ్ సైట్ అవుటాఫ్ మైండ్' అన్నట్లు ఇంతకాలం దూరదూరంగా వుండిపోయి ఇప్పుడు మళ్ళీ తన దగ్గరకు వెళ్తే ఏం జరగబో తుందో?

ఇలాంటి ఆలోచనలతో రెండు రోజులు సతమతం అయి చివరికి దినేష్ పెళ్ళికి వెళ్ళాలనే నిశ్చయించుకున్నాను ఆలోగా దినేష్ పెళ్ళి పత్రిక అందింది తప్పక రావల్సిందిగా మరీ మరీ కోరుతూ వాడు వ్రాసిన ఉత్తరంతోపాటు

మరో రెండ్రోజులు గడిచిన తరువాత లలిత వ్రాసిన ఉత్తరం కూడా అందింది నన్ను చూడ కుండా ఇంకా ఎక్కువ కాలం ఉండలేననీ తప్పక దినేష్ పెళ్ళికి రావాల్సిందనీ వ్రాసింది తను ఎ ందులో

'వస్తున్నాను లలితా నీ సాన్నిధ్యానికి అయితే ఈ ప్రయాణంలో నాలో అద్భుతమైన ఊహాలూ, మధురమైన కోరికలూ ఇంచుక అయినా లేవు' అనుకున్నాను కసిగా, బాధగా

* * *

రెండవ తేదీ రాత్రి పన్నెండు గంటలకు కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ ఎక్కి మూడవ తేదీ మధ్యాహ్నం పన్నెండు గంటలకు బెజవాడలో దిగేశాను అక్కడి మిత్రులనూ, పరిచయస్థులనూ అందరినీ కలుసుకుని మాట్లాడి ఆ రోజు రాత్రి పదిగంటలకు తిరుమలా ఎక్స్‌ప్రెస్ ఎక్కాను

మరునాడు ఉదయాన్నే రైలు దిగేసరికి నన్ను రిసీవ్ చేసుకోవడానికి రామ్మూర్తి, విజయ్, రంగ స్వామి, లలిత, రాధ సిద్ధంగా వున్నారు స్టేషన్‌లో నేను ముందే నా ప్రోగ్రాం వివరంగా వ్రాసి వుండడం వలన వాళ్ళందరికీ నేను తిరుమలాలో దిగుతానని తెలుసు

నా కళ్ళు డేవిడ్ కోసం వెతికాయి వాడు రాలేదు స్టేషనుకు

'ఒరేయి డేవిడ్, నిన్ను నేను చాల ప్రేమి స్తానురా ఎందుకంటే నీవు చాల ఉన్నతమైన వ్యక్తివి!' అనుకున్నాను 'ఎ ఫ్రెండ్ వన్ హూ కంప్స్ ఇన్ వెన్ ది హోల్ వరల్డ్ హేస్ గాన్ అవుట్!' అన్న ఆంగ్ల వాక్యాల్ని మననం చేసు కుంటూ

డేవిడ్‌గాడికి కూడా తెలుసు నేను తిరుమలాలో దిగుతానని అయితే వాళ్ళందరూ నన్ను రిసీవ్ చేసుకోవడానికి వస్తున్నట్లు తెలుసు కాబోలు తను ఆగిపోయాడు

నన్ను అందరూ ఆహ్వానించారు వారి వారి ఇండ్లకు అయితే నేను ఉండదలచుకున్న నాలుగు రోజులూ డేవిడ్ ఇంట్లోనే వుండిపోతానని చెప్పేశాను

"సరే, మొదట డేవిడ్ ఇంటికి వెళ్దాము అక్కడ్నుండీ మా ఇంటికి వెళ్ళి మధ్యాహ్నం భోజనం చేసిన తరువాత డేవిడ్ ఇంటికే వెల్దువు కానీ!" అంటూ భోజనానికి ఆహ్వానం అందించింది లలిత

"నీ ఇష్టం!" అన్నాను

స్టేషను వెలుపలికి రాగానే పాతదీ, క్రొత్తదీ కాని మధ్యరకం అంబాసిడర్ కారు డిక్కీ తలుపు తెరిచాడు విజయ్ "ఈమధ్యనే కొన్నాను చవుకగా దొరికితే!" అంటూ


నా సూట్‌కేసూ, మరో పార్సెలూ డిక్కీలో పడవేసి ముందు తలుపు తెరచి స్టీరింగ్ వీల్ వెనుక కూర్చున్నాను "నీ కారు కండిషన్ ఎలా ఉందో చూస్తాను!" అంటూ

అందరూ కూర్చున్నాక విజయ్ అందించిన తాళం చెవులతో కారు స్టార్టుచేసి ముందుకు పోనిచ్చాను ఆన్ కమింగ్ ట్రాఫిక్‌నూ, మనుషు లనూ ఒడుపుగా తప్పుకుంటూ చకచకా గేర్లు మార్చి కారు వేగాన్ని పెంచాను


"ఎప్పుడు నేర్చుకున్నావురా డ్రయివింగ్? వాకన్నా బాగా నడిపిస్తున్నావే?" ఆశ్చర్యపోతూ అడిగాడు విజయ్


"మా కంపెనీకి ఒక ఫియెట్ కారూ, ఒక అంబాసిడర్ కారూ, ఒక మెటాడార్ వ్యానూ వున్నాయి ఇవికాక కంపెనీ డైరక్టర్లలో ముగ్గురికి పెద్దకార్లు పాంటియాక్, చెవర్లెట్, బెంజ్

# ఇవేమన పద్యాలు




తనదుసొమ్ము జూడ దానమియ్యగవచ్చు
నవని దొడ్డగాద దెవవికైన
నదురు బెదురులేక నన్యుల సొమ్ముల
దానమియ్యరాదు ధరనువేమ




వున్నాయి నేను ప్రతి కారూ తీసుకుంటూనే ఉంటాను ఏదో ఒక పనిమీద తరచుగా భువనేశ్వర్ లోని ఎఫిషియంట్ డ్రయివర్లలో చాలమందికంటే నేను బాగా నడపగలను ఏ కారయినా!'' అన్నాను గర్వంగా

''నీకు కారు ఇవ్వలేదా మీ కంపెనీవాళ్ళు ?'' అడిగాడు రామ్మూర్తి

''బజాజ్ చేతక్ ఇచ్చారు సరి క్రొత్తది అడిగితే కారే ఇవ్వగలరు కానీ నాకు అంత అవసరం ఏముంది ? అంతగా అవసరం అయినప్పుడు ఏ కారు తీసుకున్నా అభ్యంతర పెట్టేవారు ఎవరు ?'' అన్నాను

ఏ మలుపు ఏ గేరులో ఎలా తిప్పాలో ఫర్ఫెక్టుగా అలాగే త్రిప్పుతూ, సింగిల్ హ్యాండుతో నీట్‌గా డ్రైవ్ చేస్తూ డేవిడ్ ఇల్లున్న కాలనీవైపు కార్ను వేగంగా పోనిస్తున్న నన్నే లలిత పరీక్షగా చూస్తూండడాన్ని రియర్‌వ్యూ మిర్రర్‌లోంచి ఓరగా గమనించి మనసులోనే నవ్వుకున్నాను

డేవిడ్ ఇంటిముందు కారు ఆపి దిగగానే డేవిడ్ అతని తల్లీ ఇద్దరూ ఇంట్లోంచి వచ్చి మమ్మల్ని సాదరంగా ఆహ్వానించారు

లోపలికి వెళ్ళగానే సూట్‌కేస్ తెరచి ఫిలిప్స్ ఎలక్ట్రిక్ రేజర్‌సెట్ అందుకుని షేవ్ చేసుకున్నాను రెండు నిముషాలలో తరువాత చల్లటి నీళ్ళలో బాగా స్నానం చేసి టర్కిష్ టవల్‌తో ఒళ్ళు తుడుచుకుని (?) — [transcribed as printed:] బాగా స్నానం చేసి ట్రెయిన్ జర్నీ తాలూకు అలసట పోగొట్టుకుని డేవిడ్ వాళ్ళ అమ్మగారు అందించిన టిఫిన్, కాఫీ తీసుకున్నాను అందరితో పాటు

తరువాత సూట్‌కేసు ప్రక్కనున్న పార్సెల్ విప్పదీసి అందులోని ఇంపోర్టెడ్ ఎలక్ట్రిక్ గిటార్ డేవిడ్‌కు అందించాను ''లాస్ట్ టైం కలకత్తా వెళ్ళినప్పుడు కలకత్తా అంతా గాలించి నీ కోసం కొన్నానురా! వెరీ సుపీరియర్ క్వాలిటీ!'' అంటూ

డేవిడ్ దాన్ని అందుకుని సంతోషంగా పరిశీలించ సాగాడు

''రాధా! నీ పెళ్ళికి వచ్చినప్పుడు ప్రెజెంటేషన్ ఏమీ తేలేకపోయాను అందుకే నీ కోసం ఇది కొన్నాను, భువనేశ్వర్‌లో!'' అంటూ సూట్‌కేస్‌లోంచి ఖరీదైన ఇంపోర్టెడ్ కెమెరా తీసి

# అడ్డదారులు

రాధ చేతికి అందించాను

''థాంక్యూ రాజా! థాంక్యూ వెరీమచ్ మావారు మంచి కెమెరా కొనాలని చాలరోజులుగా అంటూనే వున్నారు అయితే మంచిది ఈ ఊర్లో దొరకమూ లేదు, మేము బయట ఊర్లకుపోయిందీ లేదు!'' అంది ఆనందంగా

డేవిడ్ కళ్ళలోని తృప్తీ, రాధ కళ్ళలోని కృతజ్ఞతా భావం నాకు ఆనందాన్ని కలిగించినా మనసులో కొద్దిగా బాధకూడా కలిగింది

'లలితా! నీకు నేను ఏమీ ఇవ్వలేని పరిస్థితిని ఎందుకు కలిగించావు నాకు ?' అని అనుకున్నాను మనసులో

''ఇక వెళ్దామా ?'' అంది లలిత

''ఓయస్! ఒక్క నిముషం '' అంటూ సూట్‌కేస్ తెరచి ఓ జత బట్టలు తీసుకుని డేవిడ్ బెడ్‌రూంలోకి వెళ్ళి తొడుక్కుని వచ్చి షూ తొడుక్కున్నాను

''నా కారు తీసుకు వెళ్ళండి!'' అన్నాడు విజయ్

''అబ్బే ఎందుకురా, కాస్త నడిస్తేకానీ ప్రయాణపు బడలిక తగ్గదు నాకు నీవు రాధనూ, రంగస్వామినీ, రామ్మూర్తినీ డ్రాప్‌చేసి వెళ్ళు నేమూ, లలితా నడిచే వెళ్తాము!'' అన్నాను మనసులో 'ఒరేయి ఇప్పుడు కన్పరుస్తున్న ఆప్యాయతలో కనీసం పాతిక భాగం అయినా రాధ పెళ్ళిలో చూపలేకపోయారు కదరా' అనుకున్నాను

''డేవిడ్! నీ పనులు ఎన్నివున్నా ముగించుకుని రెడీగా వుండు సాయంకాలము మనం అలా వెళ్ళిపోదాము నీతో మాట్లాడాల్సినది ఎంతోవుంది!''

అని డేవిడ్‌తో చెప్పి లలితతో పాటు బయల్దేరాను

విజయ్‌వాళ్ళు కార్లో వెళ్ళిపోయాక లలితా, నేమూ నడచుకుంటూ బయల్దేరాము లలిత మొహంలో ఉత్సాహాన్ని గమనించ గలిగాను అయితే నా మనసులో ఏ భావమూలేదు అంతర్గతంగా లలితమీద వున్న కోపం వలన కావచ్చు

కొద్ది దూరం నడిచాక లలిత నా ఎడంచేతిని తన కుడిచేతిలోనికి తీసుకుని నడవసాగింది

రాధ పెళ్ళికి వచ్చినప్పుడు ఇలాంటి సన్నివేశాన్నే ఊహించుకుంటూ పరిగెత్తుకు వచ్చాను నేను కానీ నిరాశా, నిస్పృహాలతో వెనక్కి వెళ్ళిపోవాల్సి వచ్చింది అప్పుడు

ఈ పర్యాయం ఏ ఊహాలూ లేకుండా వచ్చాను ఇక్కడికి కానీ అద్భుతంగా వుంది నాకు లభిస్తున్న ఆదరణ అయితే ఈ ఆదరణను సరిగ్గా నింపుకో లేక పోతోంది నా మనసు ఎందుకో అంతరంగంలో కారణం తెలియని సంఘర్షణ కూడా లేకపోలేదు కొద్దిగా

లలిత నన్ను తమ ఇంటికి చేయిపట్టుకుని నడిపించుకు వెళ్తోంది బహుశా పార్కుకు లేక మరెక్కడికైనా కూడా తీసుకు వెళ్తుందేమో? తన ఒడిలో తలపెట్టుకుని పడుకున్నా ఆమెకిప్పుడు అభ్యంతరం వుండదు బహుశా! దినేష్ పెళ్ళికి కూడా ఇలాగే చెట్టాపట్టాలేసుకు వెళ్ళవచ్చు

అప్పుడు నాలో లేనిదేమిటి ? ఇప్పుడున్న దేమిటి ??

పెద్దలు మిగిల్చింది కాక స్వంతంగా సంపాదిస్తున్న డబ్బు, హోదా, ఆర్టిస్టుగా సమాజంలో గుర్తింపు!

మనిషికీ, మనసుకూ కూడా కావాల్సినవి ఇవేనా ?

ఆనాడూ, ఈనాడూ కూడా నాలో ఉన్నదీ, ఎప్పటికీ నాతోనే ఉండిపోయేది ఒక్కటుందనీ, అది 'నిజాయితీగా, సజావుగా, అసలు సిసలు మనిషిలా బ్రతకాలనే కోరిక' అనీ వీళ్ళు గుర్తించరు వీరికి అలాంటివి అవసరం లేదు 'సింగినాదం' అని కొట్టి పారేస్తారు కూడా

ఇలాంటి ఆలోచనలలో మునిగిపోయిన నేను లలిత కరస్పర్శలో ఎలాంటి అనుభూతినీ పొందలేక పోయాను ఆమె ఉత్సాహంగా చెప్తున్న కబుర్లకు యదాలాపంగా ఊకొట్టడం తప్ప వినడంలో ఆనందాన్ని అనుభవించలేపోయాను

లలిత వాళ్ళ ఇల్లున్న వీధి దగ్గర పడగానే లలిత నా చేయి వదిలేసింది ''రాజా, నీవో జడ పదార్థం అయిపోతున్నావు!'' అంటూ —

(ఇంకా వుంది)

# అడ్డదారులు

ధారావాహిక

టి.ఎస్.ఎ.కృష్ణమూర్తి

పెళ్ళికి మొదట డేవిడ్‌ను వెళ్ళిపొమ్మన్నాను వాడు నన్ను అట్టే బలవంతం చేయకుండా తెల్లవారుఝామునసే వెళ్ళిపోయాడు వాడి మోటారు సైకిలుమీద

నేను బాగా నిద్రపోయి లేచి, స్నానంచేసి డేవిడ్ వాళ్ళ అమ్మగారు వడ్డించిన పూరీలు తిని డ్రెస్ వేసుకుని కాఫీ త్రాగేసి ముహూర్తం సమయానికి కేవలం అరగంటముందు బయల్దేరి కాలినడకన పెళ్ళిపందిరి చేరుకునేసరికి ముహూర్తానికి కేవలం పది నిముషాలే వ్యవధి వుంది

ఆనందం, ఉత్సాహాలతో పెళ్ళి మండపం కళకళలాడుతోంది ఎక్కడ చూసినా సంతోషం వెల్లివిరుస్తోంది రాధ భర్త కిషోర్ నేను రాధకు ప్రజంట్ చేసిన కేమరాతో చకచకా పెళ్ళి ఫోటోలు తీస్తున్నాడు ఫోటోలు తీయడంలో అతను ఎఫిషియంట్ అని గ్రహించాను

వధువు మెడలో తాళిబొట్టు కట్టేశాడు దినేష్ వారిమీద అక్షింతల వర్షం కురుస్తోంది నా చేతిలోని అక్షింతలను వారిమీదకు మూడు పర్యాయాలుగా విసిరి వెనక్కి జరిగాను ఇంకా అక్షింతలు పడ్తూనేవున్నాయి నా తలమీద కూడా అక్షింతలు పడ్తున్నాయి కొద్దికొద్దిగా

లలిత కళ్ళతో నాకోసం వెతుకుతూ ఉండడాన్ని ఖరీదైన డే అండ్ నైట్ యూస్ ఇంపోర్టెడ్ గాగుల్సులోంచి గమనించాను నేను

ఐదు నిముషాలలోపే నా మిత్రులంతా నన్ను కలుసుకున్నారు తమ స్నేహితులను పరిచయం చెయ్యడం వగైరాలు చెయ్యసాగారు నిర్లక్ష్యంగా వారిని వదిలించుకుని ఆ చివరికి నడుచుకుంటూ వెళ్ళి ఓ బెంచీమీద కూర్చున్నాను సిగరెట్ వెలిగించుకుని

నా భుజంమీద చేయిపడ్డది . నాకు ఆనందం కలిగిస్తూ

“ఒరేయ్ ఎక్కడ చచ్చావురా నన్ను వంటరిగా వదిలేసి ! ?” అంటూ కోపంగా చూశాను డేవిడ్‌కేసి

“నీవో ఇడియట్‌విరా !” అన్నాడు వాడు నవ్వుతూ

“ఎందుకు ?”

“రాధ పెళ్ళిలో మనవాళ్ళు నీపట్ల ఎలా ప్రవర్తించారో అలాగే ప్రవర్తిస్తున్నావు నీవు ఇప్పుడు వారిపట్ల . అది మాత్రం నాకు బాధ కలిగిస్తోంది

(గత సంచిక తరువాయి)

నేను వారు రియలైజ్ అయితే చూడాలని అనుకున్నాను కానీ నీవే ప్రలోభానికి గురయి వింతగా ప్రవర్తిస్తే చూడాలని అనుకోలేదు ”

“అవునూ నేను ఎక్కడ చచ్చాను? వెధవా నీవు వచ్చి పది నిముషాలు కూడా దాటలేదు అప్పుడే నింద నామీద వేస్తున్నావా స్టుపిడ్ !” అని దులిపేశాడు డేవిడ్ నన్ను

“అవును కదూ ? అయినా నాకెందుకో వంటరిగా వున్నట్లే అన్పిస్తోందిరా !” అన్నాను

వాడు నవ్వాడు స్వచ్ఛంగా, నల్లటి ముఖంలో తెల్లటి పలువరుస మెరుస్తోండగా

“ఒరేయి వంటరిని అనుకోకు, ఇప్పుడు కావాలంటే ఈ పందిట్లోని జనం అంతా నీ దగ్గరకు వచ్చేస్తారు !” అన్నాడు

నేను జవాబు చెప్పలేదు

“చదివింపులు ప్రారంభించారురా, ప్రెజెంటేషన్ ఏమి తెచ్చావు ?” అని మళ్ళీ వాడే అడిగాడు

“ఏమీ తేలేదురా !” అన్నాను

“నీతో కసి వుందిరా ఇంకా వీరిమీద ఐ కెనాట్ లైక్ దట్ మన కాలేజీ డేస్ ఫోటోలన్నీ సెట్ చేసి మంచి ఆల్బం తెచ్చాను నేను మన ఇద్దరి పేరిటా చదివించేస్తాను అన్నట్లు నేను వచ్చేవరకూ నీవు ఇక్కడే పడివుండు ప్రజెంటేషన్ ఇచ్చేసి శిల్పను వాళ్ళింటివద్ద దించేసి వచ్చేస్తాను అంతవరకూ కాచుకో నాకోసం !” అన్నాడు వాడు

“ఓ. కే యూర్ విష్ యూ ఆల్ ది బెస్ట్ !” అన్నాను ఆవులిస్తూ

డేవిడ్ వెళ్ళిపోయాడు కాన్ఫిడెంట్ చిరునవ్వుతో తన గర్ల్‌ఫ్రెండ్ శిల్ప నిలబడివున్న వైపు

డేవిడ్ హృదయం చాలా స్వచ్ఛమైనది అందుకే కాబోలు భగవంతుడు వాడికి ఎందులోనూ అన్యాయం చేయదలుచుకున్నట్టు కన్పించదు డేవిడ్ క్రిస్టియన్ అయినా హైక్యాస్ట్ బ్రాహ్మణులు అయిన శిల్ప తల్లిదండ్రులు డేవిడ్, శిల్పల ప్రేమకు ఆటంకం కలిగించకపోవడమేకాదు మనస్ఫూర్తిగా ఆశీర్వదించారుకూడా శిల్ప చదువు పూర్తయిపోగానే వారి పెళ్ళి జరిగిపోతుంది

విచిత్రంగావున్న సంఘటనలను తలచుకుని ఆశ్చర్యపోతూ క్రొత్త సిగరెట్ వెలిగించుకున్నాను

ఆనాడు రాధ పెళ్ళి కూడా ఈ కళ్యాణమండపంలోనే జరిగింది అప్పటి మనుషులే ఎక్కువగా కన్పిస్తున్నారు ఈ పెళ్ళిలో కూడా

అవే బెంచీలు అదే వంటరితనం అదే ఇన్‌ఫీరియారిటీ ఫీలింగ్ బహుశా ఈ ఫీలింగ్ నాలోంచి పోదేమో? అయితే వీటన్నిటికీ అతీతంగా ఏదో ఆలోచిస్తోంది నా మనసు

కాశ్మీర్ సిల్క్ శారీలో అందంగా, నిండుగా కన్పిస్తున్న లలిత చిరునవ్వుతో వెలిగిపోతూ వచ్చింది నా దగ్గరకు

“ఇక్కడ దాక్కుంటే ఎలా మహాశయా? పద వెళ్దాము నా ఫ్రెండ్సుకు నిన్ను ఇంటర్‌డ్యూస్ చెయ్యాలి. ఆ తరువాత భోజనానికి వెళ్దాము నాకు ఆకలిగా వుంది !” అంది గోముగా

రెండు నిముషాలపాటు లలిత మొహంలోకి చూస్తూ మౌనంగా వుండిపోయాను ‘లలిత లేని నా జీవితం నీళ్ళులేని తటాకంలా వుంటుంది అయినా తప్పదు ’ అనిపించింది

“సారీ లలితా! నౌ ఆయాం ఇన్ ఎబ్యాడ్ మూడ్ దయచేసి నన్నిప్పుడు ఎవరికీ పరిచయం చెయ్యకు భోజనానికి కూడా కాస్సేపు ఆగి వెళ్దాము డేవిడ్ రానీ! ” అన్నాను

“సరే, నీయిష్టం ” అంటూ నా ప్రక్కనే బెంచీమీద కూర్చుంది లలిత నాకు చాల కొద్ది దూరంలో

ఐదు నిముషాలు మౌనంగా గడచిపోయాయి మొదట తానే నిశ్శబ్దాన్ని భంగం చేసింది

“ఇంక ఏం చెయ్యదలచుకున్నావు రాజా ?”

“యల్ యల్ బి చేయాలనుకుంటున్నాను లలితా !”

“ఎందుకు ?”

“ఎందుకో స్పష్టంగా నాకే తెలియదు చేయాలని అన్పించింది, చేయదల్చుకున్నాను అంతే!” అన్నాను చిన్నగా నవ్వి సిల్లీ ప్రశ్నకు సిల్లీ జవాబు

“భువనేశ్వర్‌లోనే స్థిరపడి పోయినట్లేనా?”

“ఇప్పటికి అంతే! నేను ఆ కంపెనీని వదలను, వాళ్ళు నన్ను చచ్చినా వదలరు భవిష్యత్తులో ఎప్పడైనా ఆంధ్రలో మా బ్రాంచి పెద్దది ఏదయినా ఏర్పాటయితే అప్పుడు వస్తానేమో ఆంధ్రదేశంలోకి మళ్ళీ !”

ఒక నిముషం నిశ్శబ్దం తరువాత నెమ్మదిగా నా కళ్ళల్లోకి చూస్తూ అంది లలిత “రాజా మన మన పెళ్ళి ”

నాకు నవ్వువచ్చింది నవ్వేశాను

“యల్ యల్ బి అయిపోయే వరకూ పెళ్ళి చేసుకో దలచుకోలేదు లలితా నేను !” అన్నాను కాస్త కరకుగా కానీ ఆమాట అన్నందుకు నా మనసు ఎంతో బాధ పడింది నిజానికి

లలిత ముఖం చిన్నపోయింది తను చాల హర్ట్ అయిందని గ్రహించాను నేను

“నేను అంతకాలం ఆగలేను రాజా ! ఇప్పటికే నేను పొరపాటు చేశానేమోననే భావంతో బాధ పడ్తున్నాను. త్వరలో మన పెళ్ళి జరిగిపోవాలి !” అంది

ఇంతలో తనని తన స్నేహితురాళ్ళు పిలిచారు కొంత దూరంలోంచి, ‘అబ్బ ఈ సంఘటనలు ఎందుకింత విచిత్రంగా జరుగుతాయి ?’ అనుకున్నాను

‘లలితా, లలితా ఆనాడు ఎందుకలా ప్రవర్తించావు ? నా గుండెను ఎందుకలా బద్దలు కొట్టావు ? నన్నెందుకు అంతగా బాధించావు అందరిలో ఒకదానివిగా ? నేను నిన్ను ప్రేమిస్తూనే వున్నాను ఇప్పటికీ కానీ నిన్ను పెళ్ళి చేసుకుని నాతో జీవితాన్ని పంచుకునే ఆలోచన మాత్రంలేదు నాలో ’ అని బాధగా అనుకున్నాను లలిత వెళ్ళిపోయాక

ఎప్పుడో ఎక్కడో చదివిన ఓ సంస్కృత శ్లోకం హఠాత్తుగా జ్ఞాపకం వచ్చింది నాకా సమయంలో

అమంత్ర మక్షరం నాస్తి
నాస్తి మూల మనౌషధమే
అయోగ్యః పురుషః నాస్తి
యోజకస్తత్ర దుర్లభః !

మంత్రానికి పనికిరాని అక్షరమూ, మందుకు పనికిరాని మూలికా ఉండవు ఈ ప్రపంచంలో అదే విధంగా అయోగ్యుడైన పురుషుడూ ఉండడు ప్రపంచంలో ఉపయోగించు కోగలిగిన సామర్థ్యం కలిగిన వారు లభించడమే కష్టం

కాస్త నలిగిన బట్టలతో, నిజాయితీగా ‘నా జీతం ఇంతే’ అని చెప్పుకుంటూ రాధ పెళ్ళికి వచ్చిన నన్ను ఓ అయోగ్యుడి క్రింద, పనికిమాలిన వాడి క్రింద జమకట్టేసి నన్ను ఎంతో కించపరచి, చిన్న చూపు చూసిన వీళ్ళంతా ఇప్పుడు నాకు ఎంతో ఇస్తున్నారు

వ్యక్తిగత విలువలను గుర్తించగలవారు చాల తక్కువన్నమాట ఈ సమాజంలో !

డేవిడ్ వచ్చి నా భుజంమీద చేయివేసి నవ్వే వరకూ ఈ ఆలోచనలు నన్ను వదల లేదు

* * *

సాయంకాలము నాలుగు గంటలు దాటుతోంది డేవిడ్ బజారుకు వెళ్లాడు ఏదో పని వుందని డేవిడ్ వాళ్ళ అమ్మగారు వంటగదిలో వున్నారు ఏదో పని చేసుకుంటూ హాల్లోని సోఫాల్లో ఎదురెదురుగా కూర్చుని వున్నాము నేనూ లలితా అప్పటికి పది నిముషాలుగా భయంకరమైన నిశ్శబ్దం రాజ్యమేలు తోంది మా మధ్య

“మరొక్కసారి బాగా ఆలోచించుకుని నీ నిర్ణయం చెప్పు రాజా ! నీకు దూరంగా ఇక ఉండలేను నేను ”

అంది లలిత నిశ్శబ్దాన్ని చివరికి భంగపరుస్తూ

“నా యల్ యల్ బి , నీ పి హెచ్ డీ. రెండూ ముగుస్తాయి కదా కొంత నిదానిస్తే !”

నాలో ఉబికిన ప్రేమభావాన్ని అణచుకుంటూ అన్నాను

“లేదు రాజా ! నీకు దూరంగా ఇక ఉండలేను పెళ్ళి చేసుకోమని మా వాళ్ళుకూడా ఎక్కువ ఒత్తిడి చేస్తున్నారు నీవు ఈ రోజు బాగా ఆలోచించుకుని ఓ నిర్ణయానికిరా ! రేపు ఉదయాన్నే నేనే ఇక్కడికి వస్తాను నీవు యస్ అంటే మా వాళ్ళకు చెపుతాను నేను నన్ను నిరాశ పరచవని ఆశిస్తాను ”

అంటూ సోఫాలోంచీ లేచి తన వ్యానిటీ బ్యాగ్ అందుకుంది లలిత

మెరూన్ బార్డర్ కలిగిన పింక్ కలర్ ఆర్గంజా శారీలో దేవకన్యలా నిలబడ్డ లలితవైపు తదేకంగా చూశాను ఒక్క నిముషం జవాబు చెప్పకుండా .

నా మనసులో ప్రేమకూ, కోపానికీ మధ్య సంఘర్షణ జరుగుతోండగా

తనమీద, తన గత ప్రవర్తనమీద ఎంత కోపం వున్నా ఆమెమీద వున్న ప్రేమను తొలగించుకోలేక పోతున్నాను నా మనసులోంచీ అందుకే అన్నాడేమో మాన్‌కన్ “లవ్ ఈజ్ లైక్ వార్ ! ఈజీ టూ స్టార్టు బట్ వెరీ డిఫికల్ట్ టూ స్టాప్” అని

“రాజా ! ఒక ప్రశ్న !” అంది లలిత నా నిశ్శబ్దాన్ని భరించలేక

“ఏమిటి ?”

“ప్రస్తుతం నీవు నన్ను ప్రేమించడం లేదా?”

ఆమె ప్రశ్న నన్ను కలత పరిచింది

“ఏం ప్రశ్న లలితా ? అసలు అలాంటి అనుమానం రానీయకు కానీ కానీ ”

చెప్పలేక తడబడ్డాను

ఎలా చెప్పాలో తోచలేదు ‘నిన్ను ప్రేమిస్తాను. కానీ పెళ్ళి చేసుకోను’ అని ఎలా చెప్పను ?

“గుడ్ ! నేను రేపు, ఉదయాన్నే బ్రేక్‌ఫాస్ట్ సమయానికి ఇక్కడికి వచ్చేస్తాను నీ నిర్ణయం వినడానికి ”

అంటూ కొద్దిగా ముందుకు వంగి నా బుగ్గ చిన్నగా గిల్లి గదిలోంచీ వెళ్ళిపోయింది లలిత అందంగా నడచుకుంటూ

* * *

సైలెన్సరు మఫ్లర్లు తీసివేయబడ్డ డేవిడ్ జావా మోటారుసైకిలు టపటపా పెద్ద శబ్దం చేసుకుంటూ వేగంగా వచ్చి ఇంటి ముందు ఆగింది

‘ఓ హసీనా జుల్ఫోవాలీ జానేజహా ! పాటను ఈలపాటగా పాడుతూ ఇంట్లోకి ప్రవేశించాడు డేవిడ్ ఉత్సాహంగా

“ఒరేయ్ అవధానీ, తిరుమలా ఎక్స్‌ప్రెస్‌లో బయల్దేరి వెళ్ళిపోతున్నాను ! బెజవాడలో మెయిల్ ఎక్కేస్తాను” అన్నాను

వాడి ఈలపాట ఆగిపోయింది సదా వాడి



భారతి

సాహిత్య మాసపత్రిక

తెనుగువారి సంస్కృతికి ప్రతిబింబం

విడి పత్రిక : రూ. 4/-


# అడ్డదారులు

పెదవుల మీద నిలచివుండే చిరునవ్వు మాయం అయింది నిముషం పాటు

"పారిపోతున్నావా ?" అని అడిగాడు నా కళ్లల్లోకి సూటిగా, సీరియస్‌గా చూస్తూ

వాడి ప్రశ్నవిని ఉలిక్కిపడ్డాను వీడికి జోతిష్యం కూడా తెలుసా ? అన్పించింది కొద్దిక్షణాలు కానీ మౌనం వహించాను మాట్లాడకుండా

"పగ సాధించడం పౌరుషం కాదు ఒకరి తప్పిదాన్ని ఓరిమితో భరించగమే నిజమైన పౌరుషం, అని షేక్స్‌పియర్ కొటేషన్ను పదేపదే చెప్తూ ఉండే వాడివి కదరా ?" అన్నాడు వాడు కొద్దిగా బాధ పడ్తూ

"కానీ వీళ్ళు " వీళ్ళు నమిలాను దొరికి పోయినట్లు

"ఊ వీళ్ళు ఏం చేశారు ? అప్పుడు ఏదో చేశారనుకో ! ఆ తరువాత అందరూ పశ్చాత్తాప పడేవుంటారు "

"కానీ వాళ్ళు పశ్చాత్తాప పడి నందువల్ల ఏం లాభం ? ఎన్నోరోజులు ఆత్మశాంతి లేకుండా నేను పడిన బాధ, పొందిన అశాంతి ఏమయినా తుడుచుకు పోయి వుంటుందా ?" అని అడిగాను కోపంగా

"కానీ నా ఉద్దేశ్యంలో రకరకాల మనస్తత్వాలు కామన్ అందరూ మనలాగే వుండాలని అనుకోవడం అవివేకం వాళ్ళు అప్పుడు నిన్నేదో చిన్న చూపు చూశారని ఇప్పుడు నీవు క్రూయల్‌గా ప్రవర్తించడం నాకు బొత్తిగా నచ్చలేదు మామూలు మనుషుల కన్నా కాస్త ఎత్తున మనం ఉన్నామనీ, అందరికన్నా కాస్త విశాలంగా ఆలోచించగలమనీ, అనుకునే వాణ్ణి నా నమ్మకం వమ్మయి పోతోంది " అన్నాడు డేవిడ్ బాధగా

కొన్ని నిముషాలు మౌనంగా ఉండిపోయాను

"ఒరేయ్ డేవిడ్, లలిత మా పెళ్ళి విషయం తేల్చుకోవడాన్కి రేపు ఉదయాన్నే ఇక్కడికి వస్తుంది తన మొహం చూస్తూ నేను తనని పెళ్ళి చేసుకోను అని చెప్పలేను అందుకే నేను వెళ్ళిపోతున్నాను బహూశా నీవన్నట్లు పారిపోతున్నానేమో ?" అన్నాను చివరికి

"కానీ నీవు లలితను ప్రేమిస్తున్నావు !" అన్నాడు డేవిడ్ కఠినకంగా వాడి కళ్ళల్లో నా పట్ల మొదటిసారిగా అసహ్యం కన్పించింది

"తెలుసు కానీ నేను ఏమీ చెప్పలేను !"

"అయితే బయల్దేర వలసిందేనా ?"

"ఊ !"

"నీ యిష్టం " అంటూ వంట ఇంటికేసి నడిచాడు డేవిడ్ వాడి వెనుకే నేనూ అడుగులేశాను నెమ్మదిగా

"అమ్మా ! వాడ్ని త్వరగా బయల్దేరి రమ్మని టెలిగ్రాం ఇచ్చారు వాడి కంపెనీ వాళ్ళు వాడు ఇప్పుడే బయల్దేరుతాడు " అన్నాడు, వాళ్ళఅమ్మ గారితో

ఆమె నా ఆకస్మిక ప్రయాణానికి నొచ్చుకుంటూ గ్యాస్‌స్టవ్ వెలిగించి వంట మొదలు పెట్టింది గబగబా



వంట తయారయి నేనూ, డేవిడ్ ఇద్దరం భోజనం ముగించే సరికి ఆరున్నర అయిపోయింది

సూట్‌కేస్ సర్దుకుని "డేవిడ్ పెళ్ళికి తప్పక వస్తానమ్మా !" అని డేవిడ్ వాళ్ళఅమ్మగారికి చెప్పి బయల్దేరాను

సూట్‌కేస్ పట్టుకుని డేవిడ్ నా వెనుక మోటారు సైకిల్లో కూర్చున్నాడు అట్టే సమయం లేకపోవడంవల్ల అడ్డదారిన చాల వేగంగా పోనిచ్చాను మోటారు సైకిల్ను

మేం స్టేషను చేరుకునేసరికి టిక్కెట్ కౌంటర్ల వద్ద హనుమంతుడి తోకను పోలిన క్యూలు పొడుగ్గా వున్నాయి. ముందు నిలబడ్డ ఓ వ్యక్తిని రెక్వెస్టు చేసుకొని భువనేశ్వర్‌కు ఓ టిక్కెట్ తీసుకొని వచ్చేశాడు డేవిడ్

ఒకటవ నెంబరు ప్లాట్‌ఫారంమీద సిద్ధంగా ఉంది తిరుమలా ఎక్స్‌ప్రెస్ ఓ టీ సీ ని కలుసుకుని ఓ బెర్తు సంపాదించాడు డేవిడ్ ఒక రిజర్వేషను కంపార్టు మెంటులో నా సూట్‌కేస్ ఆ కంపార్టుమెంటులో పెట్టేసి క్రిందికి దిగివచ్చాను

"ఒరేయి దాబిగా ! నీకు లలితమీద ఎందుకు ఆసక్తి తగ్గిపోయింది ?"

"ఇంట్రస్టు తగ్గిపోలేదురా కానీ కానీ నీలా నిజం చెప్పకుండా ఉండలేను నాకు లలిత మీద నిజంగానే కసిగా వుంది ! అడ్డదారులు తొక్కి ఘరానాగా బతికేవారికి ఇచ్చే విలువ నిజాయితీగా సజావుగా బతికేవారికి ఇవ్వని మనుషుల జాబితాలో ఆమెకూడా వుంది కాబట్టి !"

"మనం ఇప్పుడు రైల్వేస్టేషనుకు త్వరితగతిన రావడాన్కి వచ్చింది ఏ దారిరా ?"

"అడ్డదారిన !" అన్నాను నేను చికితుడ్నయి వాడి ప్రశ్న నాలో అలజడిని రేకెత్తించింది, వాడెప్పుడూ అర్థ విహీనమైన చచ్చు ప్రశ్నలు వేయడు

"అడ్డదారులు తొక్కినవారు ఈ ప్రపంచంలో ఎవరూ ఉండరేమోరా ? రేపు లలితతో నీ నిర్ణయాన్ని ఫేస్ టూ ఫేస్ చెప్పలేక ఇలా వెళ్ళిపోవడం కూడా అడ్డదారి తొక్కడమే కావచ్చు స్వార్థం లేనిది మానవుడు లేడు, ప్రపంచంలేదు ఆప్టూ సర్టన్ లిమిట్సు సెల్ఫిష్‌నెస్ ఈజ్ నాట్ ఎ సిన్ "

"కానీ డేవిడ్, నా వుద్దేశ్యంలో మనల్ని కష్ట పెట్టిన వాళ్ళని అవసరం అయితే బాధపెట్టితీరాలని తనకు మాలిన మంచితనం మనకి బాధల్ని తప్ప మరేం ఇవ్వదు అందుకే నేను ఈనాడు ఇలా ప్రవర్తించాల్సి వచ్చింది. నన్ను ఆనాడు వాళ్ళందరితో పాటు లలిత ఎంత బాధ పెట్టిందో ఎన్ని సంఘర్షణలకు గురిచేసి ఎంతకాలం బాధపడేలా చేసిందో నాకు తెలిసినంత బాగా ఎవరికి తెలుసు ?" అన్నాను ఆక్షేపణగా

"తన కాబోయే భర్త, తన సర్వస్వం మంచి పొజిషన్ సంపాదించుకోవాలని అనుకోవడం, మంచి హోదాలో ఉండాలని అనుకోవడం వలన స్వార్థపరురాలయిందా లలిత ? సుఖంగా, హాయిగా కాలం గడపాలని అనుకోవడం తప్పా ? సుఖంగా, హాయిగా జీవించాలని ప్రతి స్త్రీ కోరుకుంటుంది అందులో నాకు తప్పేమీ కన్పించలేదు

అన్నట్లు స్వార్థపరులు కాని దెవరు ? స్త్రీ

యూనివర్సిటీ రోజులలో నిన్ను ప్రేమించిన నళినిని నీవు నిర్లక్ష్యంగా చూడలేదా తను గొప్ప అందగత్తె కాదని గొప్ప హోదాను సంపాదించుకోలేకుండా వున్నావని నిన్ను ఆనాడు లలిత కొద్దిగా నిర్లక్ష్యంగా చూడడం తప్పయిందా ? వాళ్ళందరూ ఆనాడు అలా ప్రవర్తించినందుకే నీవు ఈనాడు ఈ పొజిషన్ సంపాదించుకోగలిగావని నా నమ్మకం

అందంగా, ఆక్టివ్‌గా ఉండే నిన్ను ప్రేమించిన నళినిని నీవు నీ నిర్లక్ష్యంతో గాయపరచడాన్ని నీవు మరచిపోయినా నేను ఎలా మరచిపోతాను ?''

అంటూ ఊపిరి పీల్చుకోవడానికి ఆగిన డేవిడ్ స్వచ్ఛంగా నవ్వుతున్నాడు

నా వెన్నుమీద అజ్ఞాత వ్యక్తి ఎవరో చెళ్ళున కొరడాతో కొట్టినట్లు అయింది నన్ను ప్రేమించి భంగపడిన నళిని రూపం నా కళ్ళముందు మెదిలింది

చక్కగా చదువుకుంటూండిన హుషారయిన అమ్మాయి నళిని కానీ ఆమె పెద్ద రూపవతికాదు నాతో స్నేహంగా ఉండేది చొరవ తీసుకుని నాకు ప్రేమలేఖ వ్రాసింది ఒకనాడు అయితే నాలో ఆమెపట్ల ఆ భావం లేదు నాలో ఆ ఇంప్రెషన్ కలిగించిన యువతి లలిత మాత్రమే

నా నిర్లక్ష్యమే ఆమె కాలేజి మానెయ్యడానికి కారణం అని నాకు చూచాయగా జ్ఞాపకం ఆ తరువాత ఆమె కావలిలోని జవహర్ భారతి కాలేజిలో చదువుతూ వుందని విన్నాను అంతకు మించి తరువాత విషయాలు తెలియవు నాకు

''ప్రపంచంలో ప్రతిమనిషీ ఎక్కడో ఒకచోట అడ్డదారిన నడవక తప్పదురా నాన్నా ! అయితే అన్నీ ఒక్కలాంటివి కావనుకో మొత్తానికి నీవు ఇలా ద్వేషభావాల్ని కలిగియుండడం నేను సహించలేక పోతున్నాను 'అకారణ క్రోధో వైవస్వతో రాజా' లాంటి అత్యుత్తమ చిత్రాలను సమాజానికి అందించిన శాంతి కాముకుడైన ఆర్టిస్టువు నీవు నీ మనసులో కోపం, ద్వేషం ఉండడం నాకు దుఃఖాన్ని కలిగిస్తోంది కూడా !''

అన్నాడు డేవిడ్ తన మాటలతో నాకు ఫినిషింగ్ టచ్ ఇస్తూ

రైలు కూతపెట్టింది అప్పటికే ఆఖరి గంట కొట్టేశారు

''డేవిడ్ ! నళిని ఇప్పుడు ఎక్కడ ఉంది ?'' అని అడిగాను ఎక్సైటెడ్‌గా

''ఢిల్లీలో. తన భర్త వద్ద !''

రైలు కదిలింది నెమ్మదిగా నేను కంపార్టు మెంటులోకి ఎక్కి తలుపు దగ్గరే నిలబడ్డాను, సంఘర్షణలతో మానసికంగా సతమతమైపోతూ.

''పగ, సాధింపు, ద్వేషాలకన్నా క్షమ గొప్పదని నా అభిప్రాయంరా రాజా !'' అన్నాడు డేవిడ్ ట్రెయిన్‌తోపాటు అడుగులేస్తూ

ఆలోచనల బరువుతో దిగాలు పడిపోయిన నేను జవాబు చెప్పేలోగానే రైలు వేగం అందుకుంది

''గుడ్ బై రాజా !''

''గుడ్ బై డేవిడ్ !''

డేవిడ్ ప్లాట్‌ఫారంమీద నిలబడి చేయి ఊపుతూ దూరం అయిపోతున్నాడు కానీ వాడి మాటలు నా హృదయాంతరాంతరాలలోకి చొచ్చుకుని పోతున్నాయి

హఠాత్తుగా నాకు జ్ఞానోదయం అయినట్లుగా హృదయం ప్రశాంతంగా తయారయింది

''నేను ఇప్పుడు వెళ్ళను ! వెళ్ళలేను !! లలితను అసలు వదులుకోలేను !'' అని పైకే అనుకుంటూ వేగం అందుకున్న రైల్లోంచీ దూకెయ్యడానికి ప్రయత్నించాను

''ఆగండి !'' అని ఎన్నో ఏండ్లుగా పరిచయం వున్న తియ్యటి కంఠస్వరం కంగారుగా విన్పించేసరికి తెలివి తెచ్చుకుని ఒక్క అడుగు వెనక్కివేసి ఆ కంఠ స్వరం విన్పించినవైపు చూశాను

''పరుగెడుతోన్న రైల్లోంచీ దూకి కాళ్ళూ చేతులూ విరగ్గొట్టుకోవడమో, ప్రాణాలు పోగొట్టు కోవడమో అవివేకం అవుతుంది దిగేయాలంటే గొలుసు లాగండి దిగిపోదాము !'' అంది నా సూట్‌కేస్ ప్రక్కన కూర్చునివున్న లలిత

''లలితా ! లలితా !! మై లలితా !'' అని పిచ్చివాడిలా అరుస్తూ ఒక్క గెంతులో ఆమె దగ్గరకు చేరుకున్నాను సీట్లోంచీ లేచిన లలిత ఆ ఉద్రేకంలో పరిసరాలు మరచిపోయి నా చేతులలో వాలిపోయింది.

కంపార్టుమెంటులోని కొంతమంది ప్రయాణీకులు మా దగ్గరగా గుమికూడి సినీమా చూస్తున్నట్లు చూస్తున్నారని రెండు నిముషాల తరువాతగానీ మాకు తెలియలేదు సిగ్గుపడిపోయి సూట్‌కేస్‌కు చెరోవైపున కూర్చున్నాము తెలివి తెచ్చుకుని

రైలు రేణిగుంటలో ఆగడానికి అట్టేసేపు పట్టలేదు లలితతో కలిసి రైలు దిగేసి టికెట్ కాన్సిల్ చేసుకుని స్టేషను వెలుపలికి వచ్చి ఓ టాక్సీ ఎక్కి అర్జంటుగా తిరుపతి పోనివ్వమని చెప్పాను

''అవునూ నేను ఈ రైలు ఎక్కుతానని నీకెలా తెలుసు ? అసలు నీవెలా కంపార్టుమెంటులోకి వచ్చావు ?'' అని అడిగాను నేను లలితకు దగ్గరగా జరిగికూర్చుంటూ

''గాంధీ రోడ్‌లో ఓ ఫాన్సీ షాపులో ఏదో షాపింగ్ చేసుకుంటున్నాను ఇంతలో మా ఫ్రెండ్ ఎలిజా కన్పించి ''మీ రాజా రైల్వేస్టేషన్ దగ్గర కనిపించాడు'' అంది నా గుండె ఆగిపోయింది చాల వరకూ అర్థం అయిపోయింది నీ మానసిక పరిస్థితి

ఒకసారి చేసిన పొరపాటు మళ్ళీ చేయడం ఇష్టం లేక టాక్సీలో నేరుగా స్టేషనుకు వచ్చేశాను అప్పటికే మీరు ఆ కంపార్టుమెంటు దగ్గర నిలుచుని సీరియస్‌గా డిస్కస్ చేస్తున్నారు నేను సంకోచించ కుండా ఆ పెట్టెలో ఎక్కేశాను నీ సూట్‌కేస్ నాకు బాగా గుర్తే దాని ప్రక్కనే కూర్చునేశాను నన్ను మీరు గమనించనే లేదు !''

అంటూ కొద్దిగా నవ్వింది లలిత అయితే ఆమె కళ్ళ నుండీ రెండు అశ్రుకణాలు జాలువారాయి బహుశా ఆనంద బాష్పాలేమో ?

''నేను నిన్ను రైల్లో కూడా రెఫ్యూజ్ చేసి వుంటే ?'' అని చిలిపిగా అడిగాను తన కన్నీళ్ళు తుడుస్తూ

''రైల్లోంచీ దూకి చచ్చిపోయి వుండే దాన్ని అంది లలిత సీరియస్‌గా

నేను లలిత నోటిని మృదువుగా మూసి మరో చేత్తో ఆమె తలను నా గుండెల మీదికి తీసుకున్నాను

లలిత తృప్తిగా కళ్ళు మూసుకుంది నా గుండె తృప్తితో నిండింది వేగంగా వెళ్తున్న టాక్సీలోకి వస్తున్న చల్లని గాలి మమ్మల్ని ఆశీర్వదిస్తున్నట్లుగా అన్పించింది నాకు

[ అయిపోయింది ]

